1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం | జూన్ 29, 2024 | www.navatelangana.com

పోటీ పరీక్షలపై ఉచిత అవగాహనా క్లాసులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని కాకతీయ డిగ్రీ కళాశాల సమీపంలోని మైత్రి అకాడమీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వివిధ పోటీ పరీక్షలపై ఉచిత అవగాహన క్లాసులు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్లు పాముల అశోక్, వంటల రాకేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మారుతున్న పోటీ పరీక్షల ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని ఏ ఏ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి అనే అంశాలపై అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం చే అభ్యర్థులకు సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. ఈ నెల 30 నుండి జూలై 2 జీకే కరెంట్ అఫైర్స్ సబ్జెక్టును బోధించగల జీకే మధు క్లాసులు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ సదావకాశాన్ని అభ్యర్థులు అందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాల కోసం 9063686368, 9052888852 సంప్రదించాలని తెలిపారు.

నూతన భవనాన్ని ప్రారంభించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అడవిదేవులపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష ,కార్యదర్శులు జగన్ ,సైదా నాయక్ కోరారు శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన 250 మంది విద్యార్థినులు చదువుతున్నారని, సొంత భవనం ప్రారంభం కాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నూతన భవనాన్ని త్వరగా ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్ అనిల్ అజయ్ సిపాయి కార్తీక్ పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ, ఏఎంఆర్‌పీ ఒకటవ టన్నెల్
ఔట్‌లెట్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

• కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నవతెలంగాణ-దేవరకొండ

ఎస్ఎల్‌బీసీ, ఏఎంఆర్‌పీ ఒకటవ టన్నెల్ ఔట్‌లెట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి ఎస్-ఎల్‌బీసీ, ఏఎంఆర్‌పీ ఒకటవ టన్నెల్ ఔట్ లెట్‌ను సందర్శించారు. ముందుగా కలెక్టర్ టన్నెల్ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు ఇంజనీర్లు,ప్రాజక్ట్ నిర్మాణం చేపట్టిన జయప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులతో టన్నెల్ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఏజెన్సీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ కలెక్టర్‌కు ఎస్ఎల్‌బీసీ, ఏఎంఆర్‌పీ టన్నెల్ వన్ ఔట్‌లెట్ పై వివరిస్తూ ప్రపంచంలోనే ఇది అతిపెద్ద ఐదవ పొడవైన టన్నెల్ అని, 10 మీటర్ల డయాతో చేపట్టిన ఈ టన్నెల్ మొత్తం పొడవు 43.93 కిలోమీటర్లు ఉందని తెలిపారు. ఈ టన్నెల్ ద్వారా 4,000 క్యూసెక్కుల నీటిని తీసుకువెళ్లే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని, గరిష్టంగా 5570క్యూసెక్కుల నీటి సామర్థ్యం ఈ టన్నెల్‌కు ఉంటుందని, శ్రీశైలం ప్రాజెక్టు ఎడమకాలువ ద్వారా 1925 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో టన్నెల్ నిర్మాణం చేపట్టగా,సవరించిన అంచనాల ప్రకారం ప్రాజక్ట్ 4658.59 కోట్ల రూపాయలకు పెరిగిందని తెలిపారు. టన్నెల్ నిర్మాణ పనులు ఆలస్యం కావడానికి కారణాలను కలెక్టర్‌కు వివరించారు. రాష్ట్ర విభజన, కరోనా తదితర కారణాలవల్ల టన్నెల్ నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో ఉన్న మన్నెవారి పల్లి ఎస్ఎల్బీసీ టన్నెల్ ఒకటవ ఔట్ లెట్ ను సందర్శించారు. ఇది చాలా ముఖ్యమైన ప్రాజెక్టు అని, అందువలన త్వరితగతన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో పాటు, జయప్రకాష్ అసోసియేట్స్ ప్రతినిధులతో కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(నక్కలగండి ప్రాజెక్టు)ను సందర్శించారు. వారి వెంట దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, టన్నెల్ ఏజిక్యూటివ్ ఇంజనీర్ జి జె వి సత్యనారాయణ, డి ఈ చక్రపాణి, లలిత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, రవిరాజ్ తో పాటు ,జయప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ ప్రాజెక్టు ఏజెన్సీ ఏజీఎంలు దీపక్ జైన్, వీరేందర్ సింగ్, చందంపేట తహసీల్దార్ శ్రీనివాస్, చందంపేట ఎంపీపీ పార్వతి తదితరులు ఉన్నారు.

బొగ్గు గనులను
సింగరేణి సంస్థకే కేటాయించాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, తీగల సాగర్



నవతెలంగాణ-నల్లగొండ

కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయాడానికి వేలం వేయాలని చూస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను నేరుగా సింగరేణి సంస్థకు కేటాయించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, తీగల సాగర్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలంపాటను వేస్తున్నదని సింగరేణి కంపెనీ కూడా ప్రయివేటు సంస్థలతో వేలంపాటలో పోటీపడాలని స్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. వాస్తవానికి శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు అవకాశం కల్పించి బొగ్గు గనులను సరైంది కాదన్నారు. మన రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం సిగ్గుచేటని అన్నారు. బొగ్గు గనులన్నీ ప్రయివేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణి మిగిలేదేముంటుందని, క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరిచి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. నగదీకరణ పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన అస్తూలను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు కట్టబెట్టిందన్నారు. అందులో భాగంగానే కోట్ల విలువైన గనులను ప్రయివేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయాన్ని తీసుకుందని విమర్శించారు. పదేండ్లకాలంలో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 200 బొగ్గు బావులను ప్రయివేటు సంస్థలకు కట్టబెట్టిందన్నారు. ప్రభుత్వ రంగంలో గనులు లేకపోతే యువతకు ఉపాధి అవకాశాలు కనుమరుగవుతాయన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం సింగరేణి సంస్థలో 40 వేల మంది పర్మినెంట్ కార్మికులకు, మరో 26,000 మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నదని, రికార్డు స్థాయిలో అతి తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్న ఘనత సింగరేణి సంస్థకే చెందుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక రూపాల్లో ఆదాయాన్ని తీసుకొస్తున్న సింగరేణిని ప్రైవేటీకరణ చేసి ప్రభుత్వ ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమననీతిని రాష్ట్ర ప్రజానీకం ఖండించాలన్నారు. సింగరేణికి చెందిన 22 బొగ్గు బావుల్లో బొగ్గు నిల్వలు అడగండి పోయాయని కొత్త బ్లాకులో తవ్వకాలు ప్రారంభించాలని కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇందుకు అనుమతించకుండా మోకాలు అడ్డుతున్నదని విమర్శించారు. శ్రావణపల్లి బ్లాకుతో పాటు మిగతా బ్లాక్ లను కూడా తక్షణమే సింగరేణి అప్పగించాలని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రం మీద ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకొని శాసనసభ తీర్మానం చేయాలని లేని పక్షంలో ప్రజానీకాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లిసిపిఎం జిల్లా నాయకులు బండా శ్రీశైలం, వి. వెంకటేశ్వర్లు, మహ్మద్ సలీం, పి. నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కుంభం కృష్ణ రెడ్డి, అర్రూరి శ్రీను, మంగారెడ్డి, అశోక్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నర్సింహ, రవి, శంకర్, నరేష్‌లి తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ
రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ ఇవ్వాలి

• రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రైతు సంఘం తీగల సాగర్



నవతెలంగాణ-నల్లగొండ

రైతు భరోసా ,రూ.2లక్షలు రుణమాఫీ రైతులందరికీ ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి తీగల సాగర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం దొడ్డి కొమరయ్య భవనంలో జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. వానకాలం వ్యవసాయ పనులు ప్రారంభమైందన్నారు. పెట్టుబడుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా ఎకరానికి 7500 తక్షణం సాగు చేస్తున్న రైతులందరికీ ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల పంట రుణమాఫీని ఏకకాలంలో వెంటనే మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలస్యం అయితే రైతులు వ్యవసాయ పెట్టబడుల కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారం వద్ద అధిక వడ్డీకి తెచ్చి నష్టపోయే ప్రమాదముందన్నారు. జూలై నెలలోనే రుణమాఫీ చేసి కొత్త అప్పులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండ శ్రీశైలం, ఐ.నరసింహ, నన్నూరు వెంకటరమణారెడ్డి, దేవిరెడ్డి అశోక్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి ,ఆరూరి శీను, వెంకన్న, కుంభం కృష్ణారెడ్డి, కే శ్రీనివాసరెడ్డి, మర్రి వెంకటయ్య, కంచర్ల ఉరిమిల్లమ్మ, లక్ష్మి, గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి

• జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ సక్కుబాయి



నవతెలంగాణ-పెద్దవూర

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ,వారి శేషజీవితం నిండు నూరేళ్ల ఆయుష్షు ఆరోగ్యాలతో కొన సాగాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ సక్కుబాయి ఆకాంక్షించారు. శుక్రవారం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనం లో జరిగిన అనుముల అంగన్వాడీ ప్రాజెక్టు ఐసీడీఎస్, సీడీపీఓ గంధం పద్మావతి పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. అంగన్వాడీ సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరి మన్నలను పొందారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పూల మాలాలు, షాలువాతో ఘనసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీడీఓ వేణు, ఏసీడీపీఓ సువర్ణ, పద్మావతి తల్లి భద్రమ్మ కుటుంభ సభ్యులు, ప్రాజెక్టు సూపర్ వైజర్లు వెంకాయమ్మ, రమాదేవి, సరిత, గౌసియా బేగం, కమలాబాయి, సైదా బేగం, రాజేశ్వరి, నాగమణి, యాదమ్మ, విజయ లక్ష్మి గతంలో ఇక్కడ పనిచేసిన సూపర్ వైజర్లు, రాధిక, మల్లేశ్వరి, రజని, అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు మణెమ్మ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మున్సిపాలిటీలోని 9వ వార్డుకు చెందిన ఎస్‌కె.లాల్‌బి పక్షవాతంతో బాధపడుతున్నది. ఆ వార్డ్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, శ్రీ సత్యసాయి సేవా సంస్థ వారి సౌజన్యంతో నిత్యావసర సరుకులను ఆ ట్రస్ట్ సభ్యులు మేడిశెట్టి ఝాన్సీ, చందా నాగలక్ష్మి పంపిణీచేశారు. అదేవిధంగా బెల్లి సత్తయ్య సత్తయ్య దాతల సహకారంతో రూ.7200 మందుల కొనుగోలుకు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి అంజయ్య. చందా వెంకటేశ్వర్లు. బెల్లి నరేష్ నర్రా బిక్షం రెడ్డి , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

7నుంచి15వ తేదీవరకు నేతన్న గర్జన పోరుయాత్ర

• చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్



నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

మగ్గం నడవాలి నేతన్న బతకాలి అనే నినాదంతో చేనేత వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం చేపట్టాలని డిమాండ్ చేస్తూ జూలై 7 నుండి 15 వరకు నేతన్న పోరుయాత్ర జయప్రదం చేయాలని లితెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కోశాధికారి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్లో తెలంగాణ చేనేత కార్మిక సంఘం, తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) సంఘాల సయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత ,పవర్లూమ్ పరిశ్రమకు గాని, కార్మికులకు గాని ఉపాధి ,అభివృద్ధి, సంక్షేమం కోసం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. గతంలో ఉన్న సబ్సిడీ ఐడీసీ నేతన్న బీమా, బతుకమ్మ చీరల పథకాల అమలు నిలిపివేసిందన్నారు. విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పరిశ్రమలు తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటూ మూతబడుతున్నాయన్నారు. ఇప్పటివరకు 8 మంది నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చేనేత ,పవర్ లూమ్ కార్మికులకు సంక్షేమానికి 2వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని,ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచి అమలు చేయాలని, ప్రతి నేతన్న కుటుంబానికి 5 లక్షల పెట్టుబడి సహాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేతన్న పోరుయాత్ర జులై 7 న సిరిసిల్లలో ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 ముఖ్యమైన కేంద్రాలు చేనేత ,పవర్లూమ్ కేంద్రాల్లో బస్సు యాత్ర జరుగుతుందని, జూలై 15న ఇందిరాపార్క్ దగ్గర నేతన్న గర్జన చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్ తెలంగాణ పవర్లు వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి గంజి నాగరాజు, చేనేత పవర్లు కార్మిక సంఘాల నాయకులు కర్నాటి శ్రీరంగం , గడ్డం దశరథ సురపల్లి భద్రయ్య వాలుగొండ మధు, ఎక్కలదేవ్ శంకరయ్య, ఏలే శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, సలివొజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

ధరణి ఫిర్యాదులపై ఆకస్మిక తనిఖీ

• జిల్లాజాయింట్ కలెక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ-చింతపల్లి

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థాకి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ధరణి దరఖాస్తుల పరిష్కారంతోపాటు, ప్రజావాణి పిటిషన్ల పరిష్కారాన్ని పరిశీలించారు. ధరణి దరఖాస్తులను ఎలా పరిష్కరిస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వారంరోజులలోగా పరిష్కరించాలని, సమయం ఎక్కువ తీసుకోవాల్సి వస్తే 15 రోజులుగా తప్పనిసరిగా ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం చేయాలని సూచించారు. ధరణిలో భూముల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి ఫిర్యాదుదారుల భూముల సమస్యలకు పరిష్కారం చూపి అవసరమైతే సర్వేయర్ తో కొలిపించి హద్దులు నాటించాలన్నారు. చెరువులు, కుంటలు, శిఖం భూములు ఆక్రమణకు గురైనట్లయితే సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించి సత్వరమే సర్వే చేసి హద్దులు నాటించాలని తహసీల్దార్ విజయ్ కుమార్ కు సూచించారు. అనంతరం మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కూన వెంకటయ్య భూమిని తక్షణమే ఆర్ఐ,సర్వేర్ మోకపై, వెళ్లి ధరణిలో తప్పుగా నమోదైన పేర్లను తొలగించి రైతు వెంకటయ్య భూమిని సర్వే చేయాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రతివారం అందిన ఫిర్యాదులపై రివ్యూ నిర్వహించబడుతుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట అసిస్టెంట్ డైరెక్టర్ భూమి కొలతల శాఖ అధికారి శ్రీనివాస్, చింతపల్లి తహసీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ హర్షద్, ఆర్ ఐ యాదయ్య, సర్వేర్ రతన్ లాల్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల్లో జాప్యం చేయొద్దు

• ఎస్పీ శరత్‌చంద్ర పవార్



నవతెలంగాణ-పెద్దవూర

ప్రజా ఫిర్యాదుల్లో జాప్యం జరుగకుండా తక్షణమే స్పసందించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. శుక్రవారం పెద్దవూర పోలీస్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును, పోలీస్ స్టేషన్లలో క్రైమ్ పాట్రాన్స్, ఫంక్షనల్ వర్టీకాల్స్ పనితీరు పరిశీలించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని కోరారు.సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండాలని.గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.ఈ యన వెంట మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, సాగర్ సీఐ బీసన్న పెద్దవూర ఎస్ఐ వీరబాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మెన్‌గా యాదగిరిరెడ్డి

నవతెలంగాణ -చిట్యాల టౌన్



మండలంలోని ఎలికట్టె గ్రామ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలు శుక్రవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో సంఘం చైర్మెన్‌గా గుత్తా యాదగిరిరెడ్డి వరుసగా 35వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సంఘం నూతన డైరెక్టర్లుగా సైదులు, మెట్టు మెట్టు మల్లయ్య. యాదగిరిరెడ్డి. ఉయ్యాల స్వామిలు ఎకెగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆనంతరం నూతన పాలకవర్గ సభ్యులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ్మ, ఎంపీటీసీ గోలనుగొండ దశరథ, మాజీ సర్పంచ్లు ఉయ్యాల సత్తయ్య, ఉయ్యాల సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల యాదయ్య మాజీ ఎంపీటీసీ పోలగోని సత్తయ్యలు అభినందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డైరెక్టర్లు ఉయ్యాల లింగయ్య, సంజీవ, కొండకింది వెంకట్రెడ్డి, గ్రామ కాంగ్రెస్అధ్యక్షుడు యాదగిరిచారి, కాటం వెంకన్న. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

పండితులకు పదోన్నతి హర్షణీయం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

రెండు దశాబ్దాలుగా ఎన్నో పోరాటాల ఫలితంగా భాషోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం హర్షనీయమని నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అన్నారు. ఇటీవల పదోన్నతి పొందిన యోగా గురువు మాదగాని శంకరయ్య, ప్రాచీన వస్తువులు నాణేల సేకర్త దాసోజు రవి కుమార్ లకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కౌండిన్య మాట్లాడుతూ ఇది తెలుగు భాషకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. ప్రముఖ సాహితీవేత్త రఘువీర్ ప్రతాప్ మాట్లాడుతూ ఈ పదోన్నతుల ప్రక్రియ వల్ల తెలుగు భాష మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సృజన సాహితి కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య, విశ్వం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు దాసోజు శ్రీనివాస్ జ్ఞానేశ్వర చారి, విశ్వకర్మ తేజస్విని సాహిత్య సంస్కృతిక సంస్థ అధ్యక్షులు పెండోట సోము, దేవదానం పాల్గొన్నారు.



నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

• జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్

నవతెలంగాణ-పెద్దవూర



రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అమ్మాలని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్ అన్నారు. శుక్రవారం మండలంలో పంటల సాగు సర్వే చేపట్టి మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన, పురుగు మందులు, ఎరువుల డీలర్లకు సమావేశం నిర్వహించి, మాట్లాడారు. విత్తనాలు, ఎరువుల అమ్మకంపై రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని తెలిపారు. నాసిరకమైన విత్తనాలు అమ్మితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు విత్తనాలను, ఎరువులను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువకు విక్రయించినట్లు తెలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, షాపుల లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. అయన వెంట ఏఓ సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారులు రాము ఆంజనేయులు, మధుకర్,సీతార, తనూజా, తదితరులు ఉన్నారు.

ఎస్సై ప్రవీణ్ కుమార్ పై అసత్య ఆరోపణలు సరికాదు

నవతెలంగాణ-శాలిగౌరారం

ఉన్నత చదువులు చదువుకుని బలహీన వర్గాల నుండి వచ్చిన ఎస్సీ ఉన్నతాధికారి ,ఎస్సై ప్రవీణ్‌కుమార్‌పై అసత్య ఆరోపణలు సరికాదని దళిత సంఘాల నాయకులు దేవరకొండ శంకర్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కొంతమంది నాయకులు పైరవీకారులు వారికి అనుకూలంగా పోలీస్ స్టేషన్లో పనులు జరగకపోవడం కారణంగా ఎస్సై పైన కావాలనే అసత్య ప్రచారం చేస్తూన్నారన్నారు. దళితునిపై కావాలని నిరాధారణరోపణలు చేయడాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రింగు రాంబాబు, దేవరకొండ మస్తాన్ డి.సందీప్, యస్ రవీందర్ ,పెరమాండ్ల ఉషాన్, జానీ, ఉపేందర్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

4 నుండి గ్రామపంచాయతీలో ప్రజావాణి ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవంతిపురం గ్రామపంచాయతీలో ప్రజావాణి కార్యక్రమం జులై 4వ ప్రారంభిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సోమిడి గాయత్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి గురువారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలు వినతుల ద్వారా గ్రామపంచాయతీలో ఇవ్వాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ప్రతి గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని గ్రామస్థాయిలో పారిశుద్ధ్యం, మురుగునీటి నిర్వహణ, మంచినీటి సరఫరా, నీటి నూతన కనెక్షన్లు, వీధి దీపాల సమస్య, ఇండ్ల నిర్మాణ అనుమతులు, రైతు భరోసా పథకం సమస్యలు, రైతు బీమా, ప్రధాని కిసాన్ పథకం, పంటల నమోదు, పంటల యజమాన్య సలహాలు, గర్భిణీ ఆరోగ్య సమస్యలు, శిశు ఆరోగ్య సమస్యలు, అంటువ్యాధుల నివారణ, సాధారణ వ్యాధులు, చికిత్స సహాయం, అత్యవసర వైద్య సేవలు, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ పథకంసమస్యలు, ఆరోగ్యశ్రీ పథకం సహాయం, గ్రామస్థాయి ధ్రువీకరణ పత్రాలు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, పింఛన్లు, మహిళా సంఘాల సమస్యలు, బ్యాంకు రుణాల సమస్యలు, పశువైద్య సమస్యలు ఇలా తదితర ఏమైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో వినతులు ద్వారా తెలియజేయాలని తెలిపారు. సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యే విధంగా తగు చర్యలు చేపడతామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | జూన్ 29, 2024 | www.navatelangana.com

నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి



- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని విత్తన, ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తనిఖీ చేశారు. లక్ష్మి గణపతి, రాజ్యలక్ష్మి సీడ్స్, చంద్రకళ సీడ్స్, తమ్మర సహకార సంఘం విత్తనాలను ఎరువులను తనిఖీ చేసి మాట్లాడారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లో నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలన్నారు. తమ్మరబండపాలెంలో రైతులు వేసిన జీలుగు పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాలెం రజనీ, ఆఫ్రిన్, సీఈఓ వెంకటేశ్వర్లు, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

నవతెలంగాణ-పెన్‌పహాడ్




మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా మూడు ట్రాక్టర్లను జిల్లా మైనింగ్ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. హెడ్ కానిస్టేబుల్ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దోసపహాడ్ మూసి నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న మండలంలోని దోసపహాడ్, సింగారెడ్డిపాలెం గ్రామాలకు చెందిన మూడు ట్రాక్టర్లను మైనింగ్ అధికారులు సీజ్ చేసి పోలీస్ శాఖకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

ఖరీఫ్ ప్రారంభమైనా.. ఖరారుకాని రుణ ప్రణాళిక

- రుణాల కోసం రైతుల ఎదురుచూపులు
- నూతన రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్న బ్యాంకులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమై నెల రోజులు కావొస్తున్నా.. రుణాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు మరియు వివిధ రంగాల వారికి ఇవ్వాల్సిన రుణాల విషయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా రుణ ప్రణాళిక నేటికీ ఖరారు కాకపోవడంతో రైతులు సాగు పెట్టుబడుల కోసం ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. రైతులు బ్యాంకులకు వెళ్లినట్లయితే ఈ సంవత్సరం రైతులకు ఇవ్వాల్సిన రుణ ప్రణాళికపై ఉన్నత అధికారుల నుండి విధివిధానాలు మార్గదర్శకాలు రాలేదని రైతులకు తెలియజేస్తున్నారు. నూతన రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ప్రతి సంవత్సరం కూడా ప్రభుత్వం ఉన్న అధికారులు సకాలంలో రుణ ప్రణాళికలు రూపొందించి వానాకాలం ,యాసంగి సీజన్లో రైతులకు ఇవ్వాల్సిన రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. ప్రభుత్వం ఇచ్చే రుణగలను సకాలంలో ఇచ్చినట్లయితే తమకు వడ్డీ వ్యాపారాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉండదని రైతులు పేర్కొటున్నారు. రుణ ప్రణాళిక జాప్యం కావడంతో విద్యా రుణాలు పొంది విదేశాలలో చదువుకోవాలని విద్యార్థులకు కూడా నష్టం వాటిల్లుతుంది. ప్రతి సంవత్సరం ఇదే తంతు జరుగుతున్నప్పటికీ సకాలంలో రుణ ప్రణాళికను రూపొందించడంలో ప్రభుత్వం బ్యాంక్ అధికారులు అసకాలములో సరైన నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. రైతులకు ఇవ్వాల్సిన రుణాలు విషయంలో ప్రతి సంవత్సరం మే నెలలోనే రుణ ప్రణాళిక రూపొందించినట్లయితే జూన్ మొదటి వారంలో రైతులు రుణాలు పొంది వ్యవసాయ సాగు పెట్టుబడులకు ప్రయివేటు వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉంటుంది. రుణ ప్రణాళిక ఆమలు విషయంలో కూడా రూపొందించిన విధంగా కాకుండా లక్ష్యానికి దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరం నల్లగొండ సూర్యాపేట యాదాద్రి జిల్లాలతో కలిపి 13 వేల కోట్ల ను వార్షిక రుణ



ప్రణాళికలు ప్రకటించిన అధికారులు ఇందులో సుమారు 9వేల కోట్లను రెండు సీజన్లను కలిపి అన్నదాతలకు రుణాలుగా ఇవ్వాలని ప్రతిపాదించారు. అయితే గత సంవత్సరం ముగిసే నాటికి రైతులకు ఇచ్చిన రుణాల విలువ రూ.6000 కోట్లను మించలేదు. కొందరు రైతులు నూతన రుణాలకు కోసం బ్యాంకులకు వెళితే రుణమాఫీ కింద వారి సొమ్ములను జమ చేసుకున్నారు. దీంతో రైతులు సైతం నూతన రుణాలకు వెళ్ళని పరిస్థితి మరికొన్నిచోట్ల రుణ కొన్ని బ్యాంకులవారు కొత్తరుణాలు ఇవ్వడానికి వివిధ కారణాలు చేత రైతులకు రుణాలు ఇవ్వడానికి నిరాకరించాయి. ఇదే విషయం రైతులు స్థానిక ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు తెలియజేయగా వారు జోక్యం చేసుక కొన్న రైతులకు ఇబ్బంది లేకుండా రుణాలు ఇవ్వాల్సిందని బ్యాంకారులను కోరినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం బ్యాంకర్లు వీటిని పట్టించుకోలేదు చిన్న మధ్య తరహా పరిశ్రమలు కూడా సకాలంలో బ్యాంకర్లు రుణా లు మంజూరు చేయకపోవడంతో అయా రంగాలలో ఉన్న పరిశ్రమల వారిపై కూడా ప్రభావం పడింది దీని ప్రభావం ఆయా పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులపై కూడా పడిందిఏది ఏమైనా జిల్లాకు ఖరారు చేసిన రుణ ప్రణాళికను పూర్తిస్థాయిలో విడుదల చేసి ఆయా రంగాలకు సకాలంలో విడుదల చేసినట్లయితేనే ప్రయోజనం ఉంటుంది లేనట్లయితే నష్టాలను చవిచూసే అవకాశం ఉంటుంది గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు బ్యాంకర్లు సకాలంలో సమావేశాలు నిర్వహించుకుని రుణ ప్రణాళికను సిద్ధం చేసి రైతులకు ఇతర రంగాల వారికి వెంటనే విడుదల చేయాలి అప్పుడే బ్యాంకుల మీద ప్రభుత్వం పైన నమ్మకం ఏర్పడుతుంది తిరిగి తీసుకున్న రుణాల తో లబ్ధి పొంది వారు కూడా సకాలంలో రుణాలను బ్యాంక్ వారు నిర్ణయించిన వాయిదాలను సకాలంలో చెల్లించే అవకాశం ఏర్పడుతుంది రుణాలు మంజూరు చేయటానికి దరఖాస్తు చేసుకున్న వారిని బ్యాంకుల చుట్టూ తిప్పకుండా వెంటనే రుణాలను మంజూరు చేయాలి. అప్పుడే బ్యాంకర్లపై ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుంది



ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీని వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డిభవన్‌లో రెండు రోజులపాటు జరగనున్న ఐద్వా జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ రూ.500లకు హామీలు మాత్రమే అమలు చేసిన ప్రభుత్వం మిగతా హామీలను కూడా వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజలకు అవసరమైన విద్యా, వైద్యం ఉచితంగా అందించుటకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్లు, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సమగ్రంగా సర్వేలు నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న వైద్య సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి కార్యక్రమం రూపొందించినట్లు తెలియజేశారు. సమభావన సంఘాల మహిళలకు అందాల్సిన పావలా వడ్డీ నేటికీ ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సమభావన సంఘాల మహిళలకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలపై అనేక అఘాయిత్యాలు జరుగు తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వృద్ధుల నుండి పసి పిల్లల వరకు అత్యాచారాలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించి దోషులనుశిక్షించాలని డిమాండ్ చేశారు. 1981 నుండి నేటి వరకు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐద్వా నిరంతరం పనిచేస్తుందన్నారు. ఐద్వా పోరాట ఫలితంగా అనేక హక్కులు, చట్టాలు వచ్చాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తినే తిండి పై, వేసుకునే బట్టలపై ఆంక్షలు విధిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్ కిస్ భాను, కతువా, మహిళా రెజ్లర్, మణిపూర్ ఘటన చూస్తే ఈ దేశంలో మహిళల పట్ల ప్రభుత్వాలు చూపుతున్న తీరు అర్థం అవుతుందన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా నడిచినప్పుడే అసలైన స్వాతంత్రం అని ఆనాడు గాంధీ అన్నారని నేడు పట్టపగలే ఆడపిల్లలు ఒంటరిగా నడిచే పరిస్థితి లేదన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా ఐద్వా జెండాను సీనియర్ నాయకురాలు గోలి భాగ్యమ్మ ఆవిష్కరించారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకన బోయిన సైదమ్మ వ్యవహరించారు. కర్తవ్యాలను ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి ప్రవేశపెట్టారు. ఈ శిక్షణ తరగతులలో ఐద్వా జిల్లా నాయకురాలు జూలకంటి విజయలక్ష్మి, అండం నారాయణమ్మ, సురభి లక్ష్మి, మునగాల జడ్పిటిసి దేవి రెడ్డి జ్యోతి, సృజన, నెమ్మాది లక్ష్మి, ముల్కూరి మణెమ్మ, ఎడమ పద్మ తదితరులు పాల్గొన్నారు.



సివిల్ సప్లై హమాలీలకు నూతన వేతనాలు అమలు చేయాలి

- ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి (సీఐటీయూ) నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చివ్వెంల

సివిల్ సప్లై హమాలీ కార్మికులకు నూతన ఒప్పంద వేతనాలను వెంటనే అమలు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చివ్వెంల మండల కేంద్రములో సివిల్ సప్లై హమాలీ కార్మికులతో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2024 జనవరి 1 నుంచి నూతన రేట్ల ఒప్పందాన్ని అమలు చేయాల్సి ఉన్నా కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వము అంగీకరించిన పిఎఫ్ స్వీపర్లకు కనీస వేతనాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35 వేల హమాలీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 80 లక్షల తెల్ల రేషన్ కార్డులు, మధ్యాహ్న భోజన పేద పిల్లలకు, హాస్టల్ పిల్లలు, అంగన్ వాడి కేంద్రాలకు బియ్యం ఇతర నిత్యావసర వస్తువులు అందించడంలో హమాలీ కార్మికులపాత్ర కీలక పాత్ర కీలకమని చెప్పారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనంతో పాటు పిఎఫ్, ఇఎస్ ఐ పెన్షన్ గ్రాట్యూటి తదితర చట్ట బద్ధ హక్కులతో పని భద్రత కల్పించాలని నెమ్మాది కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘము అధ్యక్షుడు అమ్మయ్య, ఉపాధ్యక్షుడు యేసు, నవీన్, వెంకన్న, వినయ్, వెంకన్న, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు పెరుగుతున్న ఆదరణ

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరుగుతోందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జూనియర్ కళాశాల) గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జక్కి ఆంధ్రయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిందని తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి తమ పాఠశాలలో కొత్తగా 103 అడ్మిషన్లు వచ్చాయని పేర్కొన్నారు. త్వరలో తమ పాఠశాలకు నూతన భవన నిర్మాణం ఏర్పాటు కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్‌లు, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత యూనిఫాం అందిస్తోందని స్పష్టం చేశారు. విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపిక

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో నాల్గవ తరగతిలో ప్రవేశం కొరకు జిల్లాస్థాయిలో బాలబాలికలను ఎంపిక చేసినట్లు జిల్లా యువజన క్రీడల అధికారి కే జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గేమ్స్ పెట్టి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎంపికకు జిల్లాలోని అన్ని గ్రామాల నుండి 57 మంది బాలురు 45 మంది బాలికలలు హాజరయ్యారని తెలిపారు. ఈ ఎంపికలో బాలబాలికలకు 09 మోటార్ క్వాలిటి టెస్టులు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది బాలురు 20 మంది బాలికలను ఎంపిక చేసి జూలై 09, 10 తేదీలలో రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికకు పంపనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ అజమ్ బాబు, వ్యాయామ ఉపాద్యాయల అధ్యక్షులు పి. మల్లేష్ జనరల్ సెక్రెటరీ ఐ శ్రీనివాస్, అథ్లెటిక్ అసోషియేషన్ సెక్రెటరీ గడ్డం వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాద్యాయులు పాల్గొన్నారు.

పెన్షనర్లు సామాజిక సేవలో ముందుండాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



పెన్షనర్లు సామాజిక సేవలో ముందుండాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల, కమిషనర్ రమా దేవిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో సంఘం యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జూన్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలలో వాళ్ల ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రిటైర్ అయిన తర్వాత ఇంటి వద్ద ఒంటరిగా గడపకుండా ప్రతిరోజు సంఘ కార్యాలయానికి వచ్చి ఆట, పాటలతో సంతోషంగా గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మీ నరసయ్య, బొల్లు రాంబాబు, వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, నరసయ్య, భ్రమరాంబ, శోభ, రఘువర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం

- మండలంలో ఆకస్మిక తనిఖీలు
- పల్లె ప్రకృతి వనాలను పరిశీలించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

ప్రజలకు సేవలందించుటలో మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కోటి నాయక్ తండ, దుబ్బ తండా, మండల కేంద్రంలోని రెవెన్యూ, మండల పరిషత్, ఎమ్మార్సీ, కార్యాలయాలతో పాటూ అంగన్ వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుబ్బ తండ కోటి నాయక్ తండాలలో పల్లె ప్రకృతి వనాలని పరిశీలించి పల్లె ప్రకృతి వనాలలో నీడనిచ్చే మొక్కలు కాకుండా పండ్లను ఇచ్చే మొక్కలను నాటాలని మొక్కల పెంపకంలో నిర్లక్ష్యంపై ఏపీఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలతో మాట్లాడుతూ రోజువారిగా ఎంత వేతనం చెల్లిస్తారని అడగగా తనకు తెలియదని చెప్పడంతో టెక్నికల్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిపై మండి పడ్డారు. ఉపాధి కూలీలకు రోజు ఎంత కూలి చెల్లిస్తామన్నది తెలియజేయాలన్నారు. 24 గంటలలో పల్లె ప్రకృతి వనాల్లో పండ్ల మొక్కలు నాటాలని హెచ్చరించారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డుల నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులని అస్తవ్యస్తంగా ఉన్నాయని చినిగిపోయే విధంగా ఉన్న వాటిని ఎందుకు ఆన్లైన్ చేయలేదని తహసిల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థులకు యూనిఫారం ఇవ్వక పోవడంపై ఎంఈఓ దారసింగ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయురాలు తెల్లపేపర్‌పై ముందస్తు సంతకం చేసి ఉంచడం చూసి కలెక్టర్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మార్సీలో పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారాలు ఉండడంతో విద్యార్థులకు అందించవలసిన వాటిని ఎమ్మార్సీలో ఎందుకు ఉంచారని ప్రశ్నించారు. 24 గంటలలో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల, గర్భిణీల హాజరు శాతాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ అడగగా ఇక్కడ లేదని ఇంటి వద్ద ఉందని ఆంగన్ వాడి కార్యకర్త సమాధానం చెప్పడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు ఉదయం స్టాక్ రిజిస్టర్‌తో తన ఛాంబర్‌లో కలవాలని ఆదేశించారు. దుబ్బ తండా, కోటినా యక్ తండాలలో ఉపాధి కూలీలతో కాసేపు ముచ్చటించారు. వీరి వెంట ఎంపీడీవో హసిం, తహసీల్దార్ వినోద్ కుమార్, ఎంఈఓ ధారసింగ్, ఎంపీఓ సంజీవ ఏపిఓ ఈశ్వర్ ఏపీఎం మంజుల పాల్గొన్నారు.

జీవో 26 దుర్వినియోగం.. !



- కౌన్సిలర్లను డమ్మీలను చేస్తూ.. కలెక్టర్‌తో బిల్లులు ఆమోదిస్తున్నారు
- మున్సిపాలిటీలో పెద్దఎత్తున అవినీతి: మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

జీవో 26 దుర్వినియోగం చేస్తూ మున్సిపాలిటీలో ప్రతి బిల్లును కలెక్టర్ ద్వారా ఆమోదం చేస్తూ కౌన్సిలర్‌లకు విలువ లేకుండా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యవసర పరిస్థితుల్లో, వరదలు, భూకంపాలు వంటి విపత్తులు సంభవించినప్పుడు మాత్రమే జీవో 26 ద్వారా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేస్తారని, కానీ మున్సిపాలిటీలో మాత్రం ప్రతి పనికి జీవో 26ను ఉపయోగిస్తూ, కౌన్సిలర్‌లను డమ్మిలను చేస్తూ చైర్మెన్ ఇష్టరాజ్యంగా వ్యవహరించారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు, కాంట్రాక్టర్‌లను బాగు చేయడానికి నిధులను దుర్వినియోగం చేశారని విమర్శించారు. గురువారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 28 బిల్లులు జీవో 26 ద్వారా ఆమోదింపచేసి, కౌన్సిల్ కు సమాచారం కోసం తెలియజేశారని అన్నారు. బాలెంల వద్ద గల డంపింగ్ యార్డ్‌లో రూ.90 లక్షల వ్యయంతో మిషనరీని మున్సిపాలిటీ కొనుగోలు చేసి కాంట్రాక్టర్‌కు సంవత్సరానికి 35 లక్షల రూపాయలు చెల్లింపులు చేస్తున్నారని, మున్సిపాలిటీకి ఎటువంటి ఆదాయం లేకున్నా, మూడేళ్ల నుండి కోటి రూపాయలు చెల్లించి అవినీతికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. టీ హబ్‌కు బీటీ రోడ్ పేరుతో రూ.41 లక్షలు, పంట కాలువలలో షీల్ట్ తొలగించడం పేరుతో రూ.56 లక్షల అవినీతి జరిగిందని ఆరోపించారు. 30 కోట్లతో కట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎందుకు పనికిరాకుండా నిరుపయోగంగా పడి వుందన్నారు. మున్సిపాలిటీ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపడుతున్నారని, అందులో తమ పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌లు మున్సిపల్ చైర్మన్‌ను గౌరవిస్తున్నారని, కాని చైర్మన్ మాత్రం పట్టణ ప్రగతి నిధులను కేవలం బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌లు ఉన్న వార్డులకే కేటాయించి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌ల పట్ల వివక్షను చూపారని మండిపడ్డారు. పదేండ్లలో మున్సిపాలిటీలో జరిగిన కోట్ల రూపాయల అవినీతిపై న్యాయ విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ లు బైరు శైలేందర్, రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, కుంభం రాజేందర్, బచ్చలకూరి శ్రీనివాస్, ధరావత్ రవికుమార్, నాయకులు సిరివెళ్ల శబరినాథ్, చంద్రు నాయక్, మాణిక్యం పాల్గొన్నారు.

ఐదేండ్లలో రూ.600 కోట్లతో అభివృద్ధి

- సర్వసభ్య సమావేశంలో జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, ఎంపీపీ నెమ్మాది బిక్షం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



గడిచిన ఐదేండ్ల కాలంలో సుమారు రూ.600 కోట్లతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపామని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్పీటీసీ అనిత అంజయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సహకారంతో ఎన్నో ఏండ్ల కలలను సహకారం చేసి కాళేశ్వరం జలాలతో మండలాన్ని సస్యశ్యామలం చేశామని, విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలోని ఈ మొట్టమొదటిసారిగా కేజీబీవీ భవనం పూర్తి చేశామని అన్నారు. హెచ్ఇఓ చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ వివిధ గ్రామాలలోని ఆరోగ్య ఉప కేంద్రాలకు కనీస వసతులైన నీరు, కరెంటు కూడా కల్పించలేదని, సంబంధిత అధికారులు ఇకనైనా వస్తువులు కల్పించాలని సభదృష్టికి తీసుకుని వచ్చారు. ఎంపీపీ నెమ్మది బిక్షం కల్పించుకొని తక్షణమే ఆరోగ్య ఉపకేంద్రాలలో నీటి వసతులు కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్‌కు తెలిపారు. ఐసిడిఎస్ నివేదిక వివరించే సమయంలో డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం సరిగా అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాములు, ఎంపీడీవో జె వెంకటేశ్వరరావు, సూపరెండెంట్ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏవో కృష్ణ సందీప్, ఏపిఎం అజయ్ నాయక్, ఏపీవో రవి, మండల విద్యాధికారి రవి, మండల వైద్యాధికారి స్రవంతి, మండల పశువైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు హనీఫా, వెంకటమ్మ వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హెలెన్ ఆడమ్స్ కెల్లర్ జీవితం స్ఫూర్తిదాయకం

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య

నవతెలంగాణ-సూర్యాపేట



హెలెన్ ఆడమ్స్ కెల్లర్ జీవితం వికలాంగుల సమాజానికి స్ఫూర్తి దాయకమని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్‌నగర్‌లో జరిగిన హెలెన్ ఆడమ్స్ కెల్లర్ 244 వ జయంతిలో ఆయన మాట్లాడారు. అమెరికా దేశంలో పుట్టిన హెలెన్ కెల్లర్ తన జీవితాంతం అంధులకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. వికలాంగులు తాము వికలాంగులమని బాధపడకుండా హెలెన్ కిల్లర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క వికలాంగుడు కృషి చేయాలని పేర్కొన్నారు. మహిళలు సమాజంలో సగభాగంగా ఉన్నారని మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. నాటికి స్వాతంత్రోద్యమ కాలం నుండి నేటి వరకు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు శిరం శెట్టి రామారావు, ఉపాధ్యక్షులు సంతోష్, జిల్లాకమిటీసభ్యులు సత్యం,రామ్ కుమార్, వనిత, అరుణ, ఉమా పాల్గొన్నారు.

గ్రామ కంఠం భూమి ఆక్రమణకు గురవుతోంది

- వ్యకాస జిల్లా అధ్యక్షులు రెమిడియాల రాజు



నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని జరిపోతుల గూడెం గ్రామంలో గ్రామ కంట భూమి ఆక్రమణకు గురవుతోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడియాల రాజు అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రెడ్డి బోయిన వెంకటేశ్వర్లుకి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామానికి సంబంధించిన కొంతమంది వ్యక్తులు గ్రామ కంఠం భూమిని ఆక్రమణ చేయాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇదే భూమి ఆక్రమణకు గురైనప్పుడు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అటువంటి భూమిలో కొంతమంది పక్క పొలాల వారు సాగుభూమిగా కలుపుకోవడం కొంతమంది కంపచెట్లను తొలగించడం గ్రామ కంఠం భూమి అని ఫ్లకార్డులు పెట్టినప్పటికీ.. వాటిని తీసేసి సాగు భూమిగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అట్టి స్థలంలో గ్రామానికి సంబంధించిన పశువుల ఆస్పటల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంగన్వాడి కేంద్రం బందెల దొడ్డి వ్యవసాయ గోదాము, గ్రామపంచాయతీకి అనుకూలంగా ఉంటుందన్నారు. అట్టి భూమిని ఆక్రమణదారుల నుండి కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంపాటి వెంకటయ్య కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి రేనబోతు జనార్దన్ రెడ్డి సంద్రాల వీరబాబు పాల్గొన్నారు.

30 నుండి కేవీపీఎస్ జిల్లా స్థాయి శిక్షణా తరగతులు

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు

నవతెలంగాణ-పాలకీడు



ఈనెల 30 నుండి రెండు రోజులపాటు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగనున్న కేవీపీఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. 1998లో అక్టోబర్ 2న ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యసాధన కోసం కుల వ్యతిరేక పోరాట సమితి ఏర్పడిందని గుర్తు చేశారు. 26 ఏండ్లుగా.. సామాజిక ఉద్యమ ప్రస్థానంలో, అనేక సమస్యల పై పోరాటాలు నిర్వహించి విజయం సాధించిందన్నారు. 2004 నుండి 2013 వరకు సుదీర్ఘంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ సాధన కోసం రాష్ట్రంలో సామాజిక ప్రజాసంఘాలను ఐక్యం చేసి విశాల ఐక్యవేదికను నిర్మించి ఉద్యమం నిర్వహించి సబ్ ప్లాన్ చట్టం సాధించడం జరిగింది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న దళిత వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ మట్టేష్, కేవీపీఎస్ నాయకులు మీసాల మట్టయ్య, రైతుసంఘ నాయకులు సైదయ్య, డివైఎఫ్ఐనాయకులు నరసింహ, సత్యనారాయణ పాల్గొన్నారు.

కొత్త క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి



నవతెలంగాణ-రామన్నపేట

జూలై 1 నుండి అమలయ్యే కొత్త క్రిమినల్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎ మజీద్, ఐలూ మాజీ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండలకేంద్రంలోని అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టికల్ 21 ద్వారా రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కొత్త చట్టాలు ద్వారా కోల్పోతున్నామన్నారు.న్యాయ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని, వెంటనే క్రిమినల్ మేజర్‌చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐలూ జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి లింగయ్య, మాజీ కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, దినేష్‌కుమార్, సుక్క శ్రవణ్‌కుమార్, నోముల స్వామి, దంతూరి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మెన్‌గా చంద్రం

నవతెలంగాణ-తుర్కపల్లి



తుర్కపల్లి మండలంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నిక శనివారం నిర్వహించగా నూతన సహకార సంఘం చైర్మెన్‌గా ఎం.చంద్రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన డైరెక్టర్లు, జీవిలికపల్లి మల్లేష్, సోమెల్ల సతీష్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్,కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు బోరెడ్డి మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు గంగదరి నర్సింహులు, పసుల కొమురమ్మ ,బోయిని చంద్రయ్య,బోయిని శ్రీను,పసుల నర్సింహులు, ఆకుల నితీష్,బోయిని పుష్పలత,సోమల్ల కరుణాకర్, బోయిని నర్సయ్య, పసుల కనుకరాజు, సకలివెంకయ్య, బోయిని మురళి, శ్రీహరి,ఆకుల భిక్షపతి,ఆకుల నరయ్య పాల్గొన్నారు.

హెచ్ఎండీఏ ప్రాంత అభివృద్ధిపై చర్చించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువనగిరి నియోజకవర్గంలోని హెచ్ఎండీఏ పరిధిలోని పట్టణాలపై శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్ స్వర్ణజయంతి భవన్‌లో హెచ్ఎండీఏ కార్యాలయంలో హెచ్ఎండీఏ కమిషనర్ సర్పరాజ్‌అహ్మద్‌ను కలిసి భువనగిరి హెచ్ఎండీఏ ప్రాంత అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన హెచ్ఎండీఏ ప్రాంత అభి వృద్ధిపై, భువనగిరి పట్టణంలో రోడ్ల సుందరీకరణ పోచంపల్లి, బీబీనగర్, భువనగిరి చెరువులను మినీట్యాంక్ బండ్ల పనుల పురోగతిపై చర్చించారు.మూసీ ప్రక్షాళనపై మూసీరివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలితో వేర్వేరుగా చర్చించారు.

'పేదలకు ఇళ్లు,స్థలాలు మంజూరు చేయాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు .ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం ఆపార్టీ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ పథకాల అమలు కోరుతూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇబ్బందులు తప్పలేదన్నారు.ఈ సమావేశంలో సీపీఐ నాయకులు పొన్నబోయిన రవి,ధారవోదయ, టెడ్డు ఆంజనేయులు, మాటూరు జానమ్మ ,బొడ్డు ఆంజనేయులు,ఆలేటి పూలమ్మ,తుమ్మ నాగమణి, జహంగీర్,బి.రాజిరెడ్డి, భిక్షపతి,బాలమణి ,లక్ష్మీ, యాదమ్మ మల్లయ్య లక్ష్మమ్మ, కృష్ణయ్య, సరళ, జహంగీర్‌బీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలం పారుపల్లి గ్రామంలో రాంపల్లి పాపయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబానికి ఆలేరుమాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ రాపోలు లక్ష్మారెడ్డి 50 కిలోల బియ్యం శుక్రవారం అందజేశారు. అదేవిధంగా స్నేహ బృందం అసోసియేషన్ వారు రూ.4వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలసంఘం చైర్మెన్ కాలే నర్సింహులు, సీతాల వీరయ్య, జూకంటి వీరయ్య, మోటే బాలమల్లేశం, జూకంటి జానకిరాములు, బాలయ్య, బాలరాజు,యాకయ్య భాస్కర్, నర్సింహులు, సత్యం, కపిల్, యాదయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటార్ రిపేర్ చేయించిన కౌన్సిలర్ స్వామి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మున్సిపాలిటీపరిధిలోని నీలగిరి థియేటర్ నందగుట్ట దగ్గర 8వ వార్డులో పనిచేయని బోరును వార్డు కౌన్సిలర్ పంగరెక్కస్వామి దగ్గరుండి కొత్త మోటార్ వేపించి ప్రజలకు నీరందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నీటిఎద్దడి లేకుండా ఉండొద్దని వేరే మోటారు వేయించామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శంకరయ్య పాపయ్య, కృష్ణ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

గుండ్లగూడెం పాలసంఘం చైర్మెన్‌గా రంగయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో శుక్రవారం నూతనంగా పాల సంఘం సొసైటీ ఎన్నికల నిర్వహించగా చైర్మెన్‌గా మైదం రంగయ్యను పాడిరైతులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.నూతన చైర్మెన్‌ను బీఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు గంపలవిజయ్,మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీవార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ ఎంపిక

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల ప్రకారం నాల్గో తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కొరకు మండలస్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయిలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ భువనగిరిలో జిల్లా స్థాయి ఎంపికలు నాల్గో తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపిక నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి కే.ధనంజనేయులు ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ బాలకృష్ణ, పీఈటీ, పీడీలతో కలిసి ఈ ఎంపికలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి ఎంపికైనబాల బాలికలు సుమారు 120 మంది పాల్గొన్నారు.వీరికి వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు.పోటీలలో ఎంపికైన బాలబాలికలను జూలై 10, 11 వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి ఎంపికలకు పంపించడం జరుగుతుందని జిల్లా యువజన,క్రీడల అధికారి కె.ధనంజనేయులు తెలిపారు.పీఈటీ నుండి పీడీగా పదోన్నతి పొందిన వ్యాయామ ఉపాధ్యాయులకు జిల్లా యువజన,క్రీడల కార్యాలయం ద్వారా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాధికారి ధనంజనేయులు, ఎస్జీఎఫ్ సెక్రెటరీ బాలకృష్ణ, పీడీలు, పీఈటీలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీర్లకు మంత్రి పదవి ఇవ్వాలని గుట్ట నుండి కొమురవెల్లి పాదయాత్ర

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు యాదగిరిగుట్ట నుండి కొమురవెల్లి దేవస్థానానికి శుక్రవారం పాదయాత్రగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పాదాల వద్ద పాదయాత్రను ప్రారంభించారు.పాదయాత్ర చేసే వారిలో కౌకుంట్ల బాల్రెడ్డి, కూరగాయల కృష్ణ,పచ్చిమట్ల మనోజ్,గుండు నరసింహ ,బండి అశోక్,ములుగు నర్సింహ, పసుల శ్రీనివాస్ ,సుడుగు వెంకటరెడ్డి, అవుల జాంగిర్ ,వెంకటేశ్ లు ఉన్నారు.ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్ ,బందరపు బిక్షపతి, ఎరుకల హేమేందర్,పెలిమెలి శ్రీధర్, సుడుగు శ్రీనివాస్‌రెడ్డి,బరిగి రామచందర్ గుండ్లపల్లి లింగంగౌడ్ పల్లపుబాలయ్య,జమాల్,తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్రకు మండలంలో అడుగడుగునా ఘనస్వాగతం, మద్దతు

నవతెలంగాణ-రాజపేట

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వాలని యాదగిరిగుట్ట నుండి శుక్రవారం పాదయాత్రగా రాజపేట మండలానికి వచ్చిన వారికి అడిగా అడిగా ఘన స్వాగతం పలికి మద్దతు తెలిపారు. సుమారు 18 కిలోమీటర్ల పాటు రాజపేట మండలంలో ఈ పాదయాత్ర సాగగా కాల్వపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాల్వపల్లి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. యూత్ కాంగ్రెస్ రాజపేట మండల్ అధ్యక్షుడు ఇంజ నరేష్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి వెంట నడిచారు. బడుగు బలహీన వర్గాల నాయకుడు ఆలేరు ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ యాదగిరిగుట్ట నుండి కొమురవెల్లి వరకు పాదయాత్ర చేస్తున్న యాదగిరిగుట్ట టౌన్ కాంగ్రెస్ నాయకులకు రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో పాదయాత్రకు గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. వారితో పాటు యూత్ కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షులు ఇంజ నరేష్, మండల నాయకులు కళ్లెం పాండు ,ఇంజ శ్రీరాములు, చేర్యాల నాగయ్య, యూత్ కాంగ్రెస్ కాలపల్లి అధ్యక్షులు ఇంజ రాజు, ఎన్ఎస్‌యూఐ కాల్వపల్లి అధ్యక్షులు చేర్యాల విష్ణు, చక్రాల బాబు, పెంట పుండరీకం, పెంట సత్యనారాయణ, మడిపల్లి పోషయ్య,ఇంజ దాస్,చేర్యాల అనిల్ కుమార్,ఇంజ నరేష్,ఇంజ శ్రీకాంత్, కార్తీక్, బబ్లు, సంజయ్, తదితర నాయకులు ఉన్నారు. బసంతపురం, రాజాపేట, పాముకుంట, సింగారం గ్రామాల గుండా ఈ పాదయాత్ర సాగగా రాజపేట పట్టణకేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో చేనేత శాలువాలతో సత్కరించి వారి వెంట నడిచారు. మంగళహారతులతో మహిళల స్వాగతం పలికారు. బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రాగానే తమ మొక్కలు చెల్లించుకుంటామని మండల ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నమిల కేదారి గౌటే లక్ష్మణ్ అంకతి బాలయ్య ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కాలే సుమలత, నరిశెట్టి కనకయ్య ఆకిరెడ్డి రమేష్, రేణిగుంట అధ్యక్షులు బొద్దుల నగేష్ పాల్గొన్నారు.

సంక్షేమవసతి గృహాలలో నిరంతర పర్యవేక్షణ చేయాలి

- విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలి
- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



సంక్షేమవసతి గృహాల పట్ల నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కాన్ఫరెన్స్‌హాలులో వివిధ సంక్షేమ శాఖల అధికారులు, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాళ్లతో ఆయన సమావేశమై వాటి పనితీరును సమీక్షిస్తూ వసతి గృహాలు, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున, కొత్త విద్యార్థులు వస్తున్నందున డార్మిటేరీలలో విద్యార్థుల ట్రంక్‌పెట్టెలు అస్తవ్యస్తంగా ఉండనివ్వవద్దన్నారు.స్టడీ రూమ్‌లను శుభ్రం చేయించాలని, వాష్‌రూములు, వాష్ చేసే ప్రాంతాలు, టాయిలెట్స్, స్నానపు ఏరియాలను బ్లీచింగ్‌పౌడర్‌తో క్లీన్ చేయించాలన్నారు.వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించాలని, పరిసరాలు, చెట్లు గడ్డి పెరిగిన చోట శుభ్రం చేయించాలని ఆదేశించారు. డైనింగ్ ఏరియా పరిశుభ్రత చాలా ముఖ్యమన్నారు. సరుకులు, స్టోర్ రూమ్ పరిశీలించాలని, పాత స్టాక్ ను పరీక్షగా పరిశీలించి గడువు ముగిసిన సరుకులు తీసివేయాలని, కిచెన్ స్టాక్‌ను పరిశీలించాలన్నారు. బియ్యం, పప్పు, వంట నూనె, దినుసులు తదితర పదార్థాల ఫ్రెష్ స్టాక్ ను వంటకు వినియోగించాలని, ఇందుకోసం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వర్షా కాలం కాబట్టి పొడి వాతావరణంలో వంట సామగ్రి వుండేలా చూడాలని, వంట మనిషి సామాగ్రిని స్టోర్ చేసే విధానాన్ని పరిశీలించాలన్నారు.వాటర్ వలన వ్యాధులు వచ్చే అవకాశం చాలా వుందని, డయేరియా తదితర వ్యాధులకు అవకాశం ఉన్నందున నీరు స్టోరేజీ చేసే ప్రాంతాలను పరిశీలించాలని, ఫ్రెష్ నీరు వాడాలని, తాగునీరు విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దన్నారు.లోటుపాట్లు ఉన్నచోట పైఅధికారుల దృష్టికి వెంటనే తేవాలని, ట్యాంకుల క్లీనింగ్, బ్లీచింగ్ నిర్వహణ పట్ల రిజిష్టర్స్ నిర్వహించాలని, ప్రతి రెండు వారాలకోసారి ట్యాంకులను కడిగించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఎలాంటి ఉపేక్ష లేకుండా వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలని, వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ప్రత్యేకించి సెలవు రోజులలో కొన్ని గంటలైనా గడపి పరిశీలించాలని, వసతి గృహాల విజిటర్ల రిజిష్టర్లను తనిఖీ చేయాలన్నారు.సీసీకెమెరాల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్ని వసతి గృహాల పట్ల సరైన షెడ్యూలుతో మెడికల్ క్యాంపులు, వైద్యుల విజిట్‌లు నిర్వహించాలన్నారు.గురుకులాలలో వున్న ఎఎన్ఎంల పనితీరు, వారి వద్ద మందుల వివరాలు, రిజిష్టర్లు తనిఖీ చేయాలని, ఏ విధమైన జబ్బుకు ఏ మందులు వాడుతున్నారనేది గమనించాలని, ఎక్కువ సార్లు వైద్య సహాయం పొందే విద్యార్థులను గమనించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అన్ని సంక్షేమ శాఖలను సమన్వయం చేసుకొని వసతి గృహాల నిర్వహణపై స్పష్టమైన లక్ష్యాలు, సాధించే ప్రగతి పట్ల పీరియాడికల్ నివేదికలు రూపొందించాలని, అలాగే ప్రతి రెండు నెలలకోసారి మోటివేషన్ ప్రేరణ కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, జిల్లా వైద్యాధికారి పాపారావు, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, వసతిగృహాల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

గృహజ్యోతికి 'ఎడిట్' కష్టాలు

- ఆన్‌లైన్ పొరపాట్లతో అర్హులకు తప్పని తిప్పలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

కరెంట్ బిల్లులు జీరో బిల్లు రావడం రావడంలేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని ఆలేరు నియోజకవర్గ బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ పాములపర్తి నరేష్‌చారి అన్నారు.మండలకేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గృహజ్యోతి పథకం (జీరో కరెంట్ బిల్) బొమ్మలరామారం మండలంలోని, మర్యాల గ్రామంలో కొంత మంది అర్హులకు అందడం లేదని ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్ చేసేటప్పుడు జరిగిన పొర పాట్లతో గృహ జ్యోతి పథకం దూరమైందని,ప్రజలు మ్యానువల్‌గా ఇచ్చిన దరఖాస్తులను. ప్రభుత్వం ప్రజాపాలన పోర్టల్లో అప్‌లోడ్ చేయించింది. ఇలా అప్లోడ్ చేసే సమయంలో మీటర్ నంబర్లను తప్పుగా వేయడం లేదా స్కీమ్కు అసలు దరఖాస్తు చేసుకోలేదన్నట్టుగా (నాట్ అప్లైడ్) నమోదు చేయడంతో అర్హులకు స్కీమ్ అందడం లేదు లబ్దిదారుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిరంతరం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించిన ప్పటికీ, అమలుకు నోచుకోవడం లేదు.ఎన్నిసార్లు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లిన ప్రజాపాలన పోర్టల్లో ఎడిట్ ఆప్షన్ ఇస్తే సమస్యలన్నింటికీ పరిష్కారం అవుతుందని అధికారులు చెబుతున్నారు.ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి జీరో బిల్‌ఎడిట్ ఆప్షన్ ఇచ్చి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.



Applicant Name	Application Number	Aadhaar Number	Ration Card Number	Mobile	Ration Card Validation Status	Gas Consumer Number Matching Status
MACHA VENKATESHAM	A/83	794901914145	309410073356	7997514636	Matched	Matched

నేడు జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



భువనగిరి కోర్టు వద్ద బార్‌అసోసియేషన్ హాలులో జరిగే న్యాయవాదుల శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి కోరారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం శిక్షణా తరగతులు విజయవంతం కోరుతూ స్థానిక న్యాయవాదులతో కలిసి కరపత్రం విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు నిరంతర విద్యార్థిగా ఉండాలని సూచించారు. ఒకటి జులై నుండి అమలయ్యే క్రిమినల్ మేజర్ యాక్ట్‌లపై గుత్తి నైపుణ్యత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని ఆలేరు, రామన్నపేట, చౌటుప్పల్,భువనగిరి కోర్టు నుండి న్యాయవాదులందరూ హాజరై ఈ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీస శ్రీనివాస్, బోల్లెపల్లికుమార్,చింతల రాజశేఖర్, రెడ్డి, వనమరాజు, టి.హరికృష్ణ, కే మురళి కృష్ణ, బీమగాని శ్రీనివాస్, పారినంది రవి, ఎం.ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

వార్డుల అభివృద్ధికి కృషి చేస్తా

- మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం భువనగిరి మున్సిపాలిటీలో 21వ వార్డులో డ్రయినేజీపై స్లాబ్ వేసే పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధి పరిచేందుకు ముందుకెళ్తామన్నారు. పట్టణంలో ఉన్న వార్డుల అభివృద్ధికై కృషి చేస్తామన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారం చేసే దిశగా పని జరిగేటట్టు చూస్తామన్నారు. ఎండింగ్ పనులన్నింటిని పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఉదగిరి విజయకుమార్, పంచద్దుల శేఖర్,మహమ్మద్అలీ,డీఈ కొండల్‌రావు, కాంట్రాక్టర్ బుగ్గ కృష్ణమూర్తి, నాగులు, కానుకుంట్ల కొండల్ పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీ.నర్సింహారావు జయంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆర్థిక తత్వవేద పూర్వ ప్రధాని పీవీ.నరసింహారావును జయంతి పురస్కరించుకొని హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు లోని పీవీ ఘాట్ లో, రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పీవీ.నర్సింహారావు చిత్ర పటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ నరసింహారావు సంస్కరణలు అమలు చేయకపోయుంటే దేశం ఇవాళ ఈ స్థితిలో ఉండేది కాదన్నారు.దేశ చరిత్ర ఉన్నంతకాలం పీవీ చరిత్ర నిలిచి ఉంటుందన్నారు. ఆయన గొప్ప సంస్కరణల శీలి అన్నారు.ఆయన మేధావి కాబట్టే అద్భుతమైన పాలన అందించారన్నారు.ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.

సూరేపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి నుంచి సూరేపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి డిమాండ్ చేశారు.శుక్రవారం భువనగిరి బస్‌స్టేషన్ కంట్రోలర్ లింగయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రం నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ప్రజలు,ప్రయాణికులు,చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.రెండు నెలల నుంచి సూరేపల్లి గ్రామానికి బస్సు రావడం లేదని,ఈనెల నుంచి పాఠశాలలు,కళాశాలలు ప్రారంభమయ్యాయి బస్సులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ప్రయివేట్ ఆటోలలో ఇతర వాహనాల ద్వారా విద్యార్థులు పాఠశాల, కళాశాలలకు వెళ్తున్నారని ఆయన తెలిపారు.భువనగిరి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్‌లకు ఫోన్ ద్వారా సమాచారం అందజేశారు. వారు స్పందించి సూరేపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు చిరంజీవి తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామానికి చెందిన వెంకటనర్సింహారెడ్డి,మురళి, ప్రభాకర్,నవీన్,మహేందర్, విద్యార్థులు ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రం సందర్శన

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అసిస్టెంట్ సెక్రెటరీ గామినీసింగ్లా శుక్రవారం సందర్శించారు. అక్కడ మాతా శిశు సంక్షేమానికి సంబంధించిన సేవలను ఆమె పరిశీలించారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణను, పిల్లలమానసిక, శారీరక అభివృద్ధిని,ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ విధానాన్ని, ఒక పూట సంపూర్ణ భోజనం, పోషణ్ ట్రాకర్ యాప్ పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట జెడ్పీటీసీ అనూరాధ, రాష్ట్ర మహిళాశిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎస్.మోతి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, సీడీపీఓ చంద్రకళ, సూపర్వైజరు జంగమ్మ పాల్గొన్నారు.

భక్తులను మోసం చేస్తున్న వ్యక్తిపై ఫిర్యాదు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

దైవ దర్శనానికి రూ.150 టికెట్ తీసుకొని వెలుతున్న భక్తుల దగ్గర టికెట్టు తీసుకోని మోసం చేసిన టంటం వెంకటేష్ అనే వ్యక్తి పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు దేవస్థానం ఈవో ఎ.భాస్కరరావు తెలిపారు.ఈవో తెలిపి వివరాల ప్రకారం..హైదరాబాద్ చెందిన సుధాకర్ అనే భక్తుడు ఒక మినీ బస్సులో వారందరు రూ.150 తీసుకొని క్యూ లైన్ దగ్గరికి రాగా టంటం వెంకటేష్ అనే వ్యక్తి భక్తుల నుండి టికెట్ వసూలు చేస్తూ అవే టికెట్లను వేరే భక్తులకు అమ్మేందుకు ప్రయత్నిస్తూ దేవస్థానానికి ఆర్థికంగా నష్టం చేకూరుస్తు న్నాడని యాదగిరిగుట పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేశారు.నిందితుడు కొబ్బరి చిప్పల సేకరణ కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్నందున సదరు కాంట్రాక్టర్‌కు కూడా టెండర్ రద్దు చేసేందుకు నోటీసు జారీ చేశారు.

సర్వేలు గురుకుల నూతన భవనాన్ని ప్రారంభించాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని సర్వేలు గురుకుల పాఠశాలలో రూ.18 కోట్లతో గురుకుల పాఠశాల భవనాన్ని వెంటనే ప్రారంభించాలని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన బీసీ సంక్షేమయువజనసంఘం సభ్యులతో కలిసి గురుకుల పాఠశాలను సందర్శించారు. ప్రస్తుతం నడుస్తున్న పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి విద్యార్థులకు అసౌకర్యంగా ఉందన్నారు.నిర్మాణం పూర్తయి ఏండ్లు గడుస్తున్నా ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ, ఉపాధ్యక్షులు కొల్లూరు నవీన్ పాల్గొన్నారు.

'విద్యకు మించిన సంపద లేదు'

నవతెలంగాణ-రామన్నపేట

మించిన సంపద లేదని, ప్రతిఒక్కరూ విద్యను శ్రద్ధతో అభ్యసించాలని మునిపంపుల ఎంపీటీసీ గాదె పారిజాత ముకుంద అన్నారు. రామన్నపేట మండలం మునిపంపుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పాఠ్య పుస్తకాలు, దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్వామి, పాఠశాల చైర్మెన్లు ఎడ్ల ధనమ్మ, కుక్కడం మహేశ్వరి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీలో అందుబాటులోకి రానున్న డిజిటల్ పేమెంట్స్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి చిల్లర బాధలు అంతఇంతా కాదు, నిత్యం ప్రయాణికులు సిబ్బందితో వాగ్వివాదాలు జరుగుతూనే ఉంటాయి. ఇప్పుడు అలాంటి వాటికి అవకాశం లేకుండా చేస్తోంది తెలంగాణ ఆర్టీసీ. హైదరాబాద్ బండ్లగూడ డిపోలో 70బస్సుల్లో చేపట్టిన డిజిటల్ పేమెంట్స్ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం అవడంతో తొలుత గ్రేటర్‌పరిధిలోని 2900బస్సుల్లో, దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ఆర్టీసీ అధికారులు యోచిస్తున్నారు. ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట బస్ డిపోలో సైతం సెల్ పేమెంట్స్ అందుబాటులోకి రానున్నాయని ఆర్టీసీ అధికారుల ప్రకటనల ద్వారా తెలుస్తోంది.దీంతో ప్రయాణికులు యూపీఐ, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా బస్సు టికెట్లు తీసుకుని ప్రయాణం చేయవచ్చు.



నేడు రైతు బంధు పథకంపై ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ సింగిల్ విండో ఆధ్వర్యంలో రైతు బంధు పథకం అమలు పై శనివారం ప్రత్యేక సర్వసభ్య సమావేశంను నిర్వహించనున్నట్లు ఆ సంఘం చైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి తేలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ ఈ సమావేశాలకు డీసీఓ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో రైతు రైతు బంధు పథకం అమలు తీరుపై రైతుల ద్వారా సలహాలను, సూచనలను, అభిప్రాయాలను సేకరించి, ప్రభుత్వానికి నివేదిక ద్వారా అందించనున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ ప్రత్యేక సమావేశంలో సొసైటీ డైరెక్టర్లతో పాటు రైతులు హాజరు కావాలని ఆయన కోరారు.

డిస్ట్రిక్ట్ గవర్నర్ దంపతులకు సన్మానం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



నల్లగొండ పట్టణంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో కొత్తగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డివేద దంపతులకు శుక్రవారం సన్మానం కార్యక్రమం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ ఛాలెంజర్స్ ఆధ్వర్యంలో ఆయనకు పూలమొక్కను అందించి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్ర మంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ ఛాలెంజర్స్ చార్టెడ్ ప్రెసిడెంట్ వనం శ్రీకిషన్, ప్రెసిడెంట్ తరు బోజు భీష్మాచార్య, సెక్రెటరీ లయన్ సూదిని వెంకట్‌రెడ్డి, లయన్ కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ల చర్చలు సఫలం

- ఆర్ఎంఓతో కలిసి తనిఖీకి ఓకే
- డాక్టర్స్ అసోసియేషన్ బృందం వెల్లడి
- నేటి నుండి యథావిధిగా జిల్లా అధికారుల తనిఖీ
- అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన ఆస్పత్రి ని జిల్లా అధికారులతో తనిఖీ చేయించే విషయంలో గత రెండు రోజులుగా మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,ప్రొఫెసర్లు,విభాగాల అధిపతులు చేస్తున్న నిరసనను విరమించుకున్నారు. ఈ విషయమై శుక్రవారం నలుగురు సభ్యులతో కూడిన నల్గొండ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, తెలంగాణ డాక్టర్ల బోధన సిబ్బంది అసోసియేషన్ బృందం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర ను అదనపు కలెక్టర్ ఛాంబర్ లో కలిసి చర్చలు జరిపారు. చర్చల అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర మాట్లాడుతూ, తనతో డాక్టర్ల బృందం జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయని తెలిపారు. చర్చల వివరాలను ఆయన వెల్లడిస్తూ శుక్రవారం నల్గొండ వైద్య కళాశాల నుండి ఇద్దరు, తెలంగాణ డాక్టర్ల బోధన సిబ్బంది అసోసియేషన్ కి చెందిన ఖమ్మం, సూర్యాపేట వైద్య కళాశాలల నుండి వచ్చిన ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్ల బృందం తన దగ్గరికి వచ్చిందని, నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని అధికారులతో తనిఖీ చేయించే విషయం తనతో చర్చించడం జరిగిందని, చర్చల సందర్భంగా జిల్లా అధికారులతో ప్రధానాస్పత్రి ని ఆసుపత్రి పర్యవేక్షకులు ఏర్పాటు చేసిన ఒక ఆర్ ఎం ఓ తో కలిపి తనిఖీ చేసేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు ఒప్పుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించు విషయములో అందరు కలిసి పని చెయ్యాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. వైద్య బృందంతో జరిపిన చర్చల ప్రకారం నల్గొండ జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎంపిక చేసిన ఆర్ఎంవో తో కలిసి రేపటినుండి జిల్లా అధిలారులు యధావిధిగా నల్గొండ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో ప్రజలకు అవసరమైన పరిపాలనపరమైన విభాగాలను తనిఖీ చేస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో చర్చలు జరిపిన వారిలో నల్గొండ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జె. శ్రీకాంత్ వర్మ, ఎల్ రమేష్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలంగాణ డాక్టర్ల బోధన సిబ్బంది అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, జోనల్ కార్యదర్శి, సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గిరిధర్ నాయక్, జి.జి. హెచ్ పర్యవేక్షకులు ప్రొఫెసర్ నిత్యానంద్ లు ఉన్నారు.

నిరుపేదలకు ఇంటిస్థలాలు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నోముల గ్రామ నిరుపేదలకు ప్రభుత్వ భూములలో భూమి కొనుగోలు పథకం ద్వారా ఇంటి స్థలాలను కొని ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి మాట్లాడుతూ ఐదు దశాబ్దాల క్రితం గ్రామంలో పేదలకు ఇచ్చిన ఇండ్లలో అదనంగా మూడు కుటుంబాల చొప్పున పెరిగినందున నిలువ నీడలేని నిరుపేదలకు భూమి కొనుగోలు పథకం ద్వారా 500 కుటుంబాలకు ఇంటి స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ జమీరుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు గ్యార సాలయ్య, కాడింగు సైదులు, మధుగౌడ్, ఎకాల శ్రీనివాస్ ముదిరాజ్, కన్నెబోయిన శ్రీనివాస యాదవ్, గ్యార సోమమ్మ, గ్యార మంజుల, మాచర్ల సంతోష, శ్రావణి, ఎర్ర ప్రమీల, ఎర్ర రేణుక, కొమురెల్లి నరసింహ, గద్దల నాగమ్మ, పందిరి జంగయ్య, ఎర్ర సునీత పాల్గొన్నారు.

ఎంపీపీ, ఎంపీటీసీలకు ఘన సన్మానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం జూలై 3తో ముగుస్తుండగా వారిని సన్మానించేందుకు ఎంపీడీఓ జన్ననాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోని మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆత్మీయ సన్మానం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులను, ఎంపీపీని అధికారులు, మాజీ సర్పంచులు వివిధ గ్రామాల నాయకులు ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాములు, ఎంపీడీవో జె వెంకటేశ్వరరావు, సూపరిండెంట్ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏవో కృష్ణ సందీప్, ఏపిఎం అజయ్ నాయక్, ఏపీవో రవి, మండల విద్యాధికారి రవి, మండల వైద్యాధికారి స్రవంతి, మండల పశువైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్, ఐసిడిఎస్ సూ పర్వైజర్లు హనీఫా, వెంకటమ్మ, వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సొంత భవనాన్ని నిర్మించాలి : ఐద్వా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పట్టణంలోని మన్యం చెలక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సొంత భవనం నిర్మించాలని ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికి సొంత భవనం లేక ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అదేవిధంగా 15 మంది సిబ్బంది, ఒకరే వైద్యులు ఉన్నారని రోజుకు సుమారు వందమంది పేషెంట్లు పి హెచ్ సి కి వస్తున్నారని పేర్కొన్నారు. వైద్యులు ఒక్కరే ఉన్నందున పేషెంట్లను చూడడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని అందువల్ల మరొక వైద్యున్ని కూడా నియమించాలని కోరారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం ఉంటుందని, ఒకే డాక్టర్ రోజు 100 మందికి పైగా వైద్య సేవలు అందిస్తున్నారని, రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా మరొక వైద్యుని వెంటనే నియమించాలని కోరారు. పిహెచ్సి లో పనిచేసే సిబ్బందికి ప్రతినెల వేతనాలు చెల్లించాలని, వైఫై కనెక్షన్ సొంత ఖర్చులతోనే ఉపయోగిస్తున్నారని, కరెంట్ బిల్లు కూడా 20 వేలు పెండింగ్ లో ఉందని తెలిపారు. ఈ సమస్యలపై త్వరగా ప్రభుత్వం స్పందించి కావలసిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

జూలై 10న కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



జూలై 10న జరిగే కార్మికుల డిమాండ్స్‌డేను జయప్రదం చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్‌యూనియన్స్ (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ కార్మికులకు పిలుపునిచ్చారు.శుక్రవారం, యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు, ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జనరల్ బాడీ సమావేశం ఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్‌కోడ్‌లను అమలు చేస్తానని చెప్పిందన్నారు.సహజ వనరులైన బొగ్గుబావులను ప్రయివేటీకరణకు పూనుకున్నదని మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా జిల్లా,మండల, పారిశ్రామికకేంద్రాలలో కార్మికులనిరసనలు, ధర్నాలు చేసి డిమాండ్స్ డేను నిర్వహిస్తా మన్నారు.కార్మికులకు ఈపీఎఫ్ చెల్లించడంలో నిర్లక్ష్యం వహించిన యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించారన్నారు.దేశ సహజవనరులైన బొగ్గుగనులను, దేశ సంపదను అమ్ముతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి బొగ్గుగనులను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం వేలం వేస్తున్నారని దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులకు నష్టం చేసే లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్మికుల సమస్యలపై జూలై 10 కార్మికుల కోర్కెల దినాన్ని జయప్రదం చేయడంలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ ప్రధానకార్యదర్శి (జీఎస్)గా చెక్కరమేష్ కగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ ఎంప్లాయిస్‌యూనియన్ (సీఐటీయూ) నూతన సీఐటీయూ ప్రధానకార్యదర్శి (జీఎస్)గా చెక్క రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వివిధ యూనియన్ల నుంచి సీఐటీయూలోకి చేరికలు

జి.రాజు, జి.నర్సింహులు, బి.నర్సింహులు, కె.కుమార్,ఎస్‌కె.అఫ్జల్ తదితరులు వివిధ యూనియన్ల నుండి సీఐటీయూలో చేరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి సుబ్బూరుసత్యనారాయణ, ప్రీమియర్ యూనియన్ నాయకులు పుప్పాల గణేష్, స్థానిక మాజీ సర్పంచ్ భీమగాని రాములు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-తుంగతుర్తి



రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములై తమతమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామపంచాయతీలో నూతన మహిళా సమైక్య భవనము, గ్రంథాలయం, పాఠశాల టాయిలెట్స్‌కు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధిలో రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు భాగస్వాములైనప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి రైతుల రుణమాఫీ తమ ప్రభుత్వం చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండగాని సుధాకర్, ఓరుగంటి సత్యనారాయణ, చింతకుంట వెంకన్న, మురళి, పెండం రామ్మూర్తి, గుండగాని మహేందర్ గౌడ్, ఝాన్సీ రెడ్డి, నల్లు రామచంద్రారెడ్డి, రుద్ర రామచంద్రు, మల్లేష్, తాటికొండ సీతయ్య, దుర్గయ్య, సాయిలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

నవతెలంగాణ-చండూరు

రాష్ట్ర వ్యాప్తంగా ప్రయి వేటు, కార్పొరేట్ పాఠశాలల్లో పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని సీనియర్ పాత్రికేయులు జెర్రి పోతుల ధనుంజయ గౌడ్ కోరారు. శుక్రవారం స్థాని కంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది..క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అన్నారు. రాష్ట్రం, కేంద్రం, జిల్లాతో పాటు మండల కేంద్రాల్లో పనిచేసే జర్నలిస్టులకు తక్కువ జీతాలు ఉండడంతో ఆర్థిక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తోందని, అయితే తమ జర్నలిస్టుల పిల్లలకు ఈ గురుకులాల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలన్నారు.

అధికారం ఎవరికీ శాశ్వతం కాదు

- జెడ్పీ చైర్‌పర్సన్ దీపిక యుగంధర్ రావు

నవతెలంగాణ-తుంగతుర్తి



అధికారం ఎవరికీ శాశ్వతం కాదని మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేది ఖాయమని జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీటీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం గాని హామీలతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఈ ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధిలో కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుపొందే విధంగా కృషి చేయాలని కోరారు. జిల్లా పరంగా నియోజకవర్గ పరంగా, మండల పరంగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. అంతరం చైర్పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్ రావు స్థానిక ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ మండలంలోని ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య గుండగాని రాములు గౌడ్ చెరుకు సృజనా పరమేష్, కవిత, మంగి, తునికి సాయిలు, తునికి లక్ష్మమ్మ గోపగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

కోదాడరూరల్: కోదాడ పట్టణ శివారులో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 900 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఆబ్కారీ పోలీసులు తెలిపారు. సీఐ ఆధ్వర్యంలో వారి టీంలతో నిర్వహించిన దాడుల్లో ఇద్దరు పట్టుబడగా ఆ వ్యక్తులపై కేసు నమోదు చేసి వారి నుండి ఒక స్కూటీని స్వాధీనం చేస్తున్నట్టు ఆప్కారి సిఐ శంకర్ తెలిపారు.

మాజీ సర్పంచ్‌కు డాక్టరేట్

నవతెలంగాణ కోదాడరూరల్

అనంతగిరి మండల పరి ధిలోని అమీనాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వర రావుకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ప్రకటించిన గౌరవ డాక్టరేట్‌ను శనివారం తమిళ నాడులో అందుకు ంటున్నారు. గ్రామభివృద్ధితో పాటు సామాజిక సేవ కార్యక్రమాల్లో ఆయన చేసిన సేవలను గుర్తించి, ఈ అవార్డును ప్రదానం చేస్తున్నారు. కోటేశ్వరరావు ఈ అవార్డు ఎంపిక కావడం పట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు అభినందించారు.

రోగులకు మందులు అందుబాటులో ఉంచాలి

నవతెలంగాణ-వేములపల్లి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు మందులను అందు బాటులో ఉంచాలని వైస్ ఎంపీపీ, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి అన్నారు.ఐద్వా ఆధ్వర్యంలోశుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు 70 నుండి 100 మంది పేషెంట్లు వస్తున్నారన్నారు. సరైన సౌకర్యాలు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల మందులను, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరిపడా బెడ్ షీట్స్, మహిళా నర్సులు లేరన్నారు .హాస్పటల్లో చెవి ,కండ్లకు, ఎలర్జీలకు సంబంధించిన మందులు లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు తంగేళ్ల నాగమణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

కార్ పార్కింగ్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణంలో కార్ పార్కింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్. వి షాపింగ్ మాల్ నందు నూతనంగా ఏర్పాటు చేసినే కార్ పార్కింగ్ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో నిర్ణీత రుసుముతో కూడిన కార్ పార్కింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని నేటి యువత వృథాగా ఉండకుండా ఏదో ఒక స్వయం ఉపాధిని ఎంచుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం ఎంపీపీ దంపతులను లను సెంటర్ నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ప్రెస్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఏర్కొండ రాము, మంగ్య నాయక్, వెంకటయ్య, శ్రీను, వి. శ్రీను, కలమ్మ, నిర్వాహకులు బాలకృష్ణ పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌పై చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-కోదాడరూరల్



మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిపై సామాజిక మాధ్యమాలలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాజిక ఉద్యమకారులు రాయపూడి వెంకటనారాయణ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో గాని హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గం ఇంకొక పది ఏళ్ళు ఉత్తమ కుమార్ రెడ్డి గాని, పద్మావతి రెడ్డి గాని అధికారంలోనే ఉంటారని మల్లయ్య యాదవ్ హైదరాబాద్ వెళ్లి వ్యాపారం చేసుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా మల్లయ్య యాదవ్ ఉత్తంకుమార్ రెడ్డిపై గాని పద్మావతిపై కానీ అసత్య ఆరోపణలు చేస్తే సహించే పనిలేదన్నారు.

రైతుబంధుపై నేడు ప్రజాభిప్రాయ సేకరణ

హుజూర్‌నగర్ : జిల్లా సహకార వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతుబంధు గురించి హుజూర్నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఈనెల 29న రైతుబంధు గురించి అభిప్రాయ సేకరణ జరుగుతుందని కార్యదర్శి పులిచింత నరేందర్‌రెడ్డి తెలిపారు. సహకార సంఘంలోని సభ్యులు మరియు రైతులు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని కోరారు.

ఉద్యోగ విరమణ అభినందన సభ

నవతెలంగాణ -చౌటుప్పల్

పట్టణకేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో విధులు నిర్వహించిన రికార్డు అసిస్టెంట్ తిరుపతయ్య, సబార్డినేట్‌గా సేవలు అందించిన వెంకయ్య, షేక్ మస్తాన్‌ల పదవీ విరమణ అభినందన సభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరోజమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ చింతల సాయిలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాస్ బుక్‌కు ,రేషన్ కార్డుకు లింకు పెట్టొద్దు

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రైతు పాస్ బుక్ కు రేషన్ కార్డుకు జత కట్టొద్దనీ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుకు రైతు పాస్ బుక్ కు సంబంధం లేకుండానే రుణమాఫీ చేయాలని కోరారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పది సంవత్సరాల నుంచి రేషన్ కార్డు జారీ చేయడం లేదని రైతు పాస్ బుక్ కు రేషన్ కార్డుకు సంబంధం లేదని రైతులు రుణాలు తీసుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కట్ ఆఫ్ డేట్ జూన్ 2018 నుండి జూన్ 2024 వరకు రుణమాఫీ చేయాలని ఎక్కువ మంది రైతులు పెట్టుబడి సహాయం కోసం జూన్ నెలలోనే రుణాలు తీసుకుంటారని తెలిపారు. ఈనెల 30న చిట్యాలలో సామ లక్ష్మి పాపిరెడ్డి గార్డెన్లో నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ తరగతులకు మండల కార్యదర్శిలు మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శిలు పార్టీ సభ్యులు ప్రజా సంఘాల బాధ్యులు అందరూ విధిగా పాల్గొనాలని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు శ్రవణ్ , రవి, ఐలయ్య పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సతో ప్రాణాలు కాపాడవచ్చు

- డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రమాదంలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించడంతో వారి ప్రాణాలు కాపాడవచ్చు అని డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాశీనాథం మినీ ఫంక్షన్ హాల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో జీవీకే సమస్త వారు డ్రైవర్లతో ఏర్పాటు చేసిన యాక్టివ్ బ్లీడింగ్ కంట్రోల్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రమాదాలు జరిగినప్పుడు రక్తాన్ని అదుపు చేయడంతో అనేక మంది ప్రాణాలు కాపాడవచ్చని ఈ ట్రైనింగ్ కార్యక్రమం ద్వారా అవగాహన పొందవచ్చు అన్నారు. జీవీకే సమస్త వారు ఇచ్చే కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా వాహన చోదకులకు ఏ విధంగా కిట్లను ఉపయోగించాలో వాటి ద్వారా ప్రమాదంలో గాయపడిన వారిని ఎలా కాపాడాలో వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. అందరికీ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాము, రజిత రెడ్డి, ఎస్సై అనిల్ రెడ్డి,కనగాల నాగేశ్వరరావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జెండా ఆవిష్కరణ

- మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు, పెద్దకొండూరు, మసీదుగూడెం, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం టీడీపీ జెండా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ పేదల పార్టీ టీడీపీ అన్నారు.బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం నేర్పించిన పార్టీ అన్నారు. కూడు, గూడు, గడ్డ అనే నినాదంతో తెలు గుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గ్రామ గ్రామాన పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు. ఎలిమినేటి మాధవరెడ్డి ఆశయాలను ఈ ప్రాంతం మరిచిపోకుండా గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. అనంతరం చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుంకరి జగ్గయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా గోశిక పాండు,బోసి నరసింహ,తూర్పునూరి శ్రీను,ప్రధాన కార్యదర్శిగా చిలివేలు రాజు, పెద్దకొండూరు గ్రామ శాఖ అధ్యక్షులుగా సంజీవ సీతయ్య, మసీదు గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల రాంరెడ్డి, చిన్న కొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు తీగుళ్ల ఐలయ్య, మండల రైతు సంఘం అధ్యక్షులుగా ముత్యాల పాపిరెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్‌గౌడ్, నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, రఘుపతి, అంజిరెడ్డి, గోవిందాచారి, మారయ్య, వీరయ్య, రామదాసు, ఎల్లయ్య, కిష్టయ్య భిక్షమయ్య, నారాయణ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యాపార రంగంలో రాణించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

యువత వ్యాపార రంగంలో స్వయంకృషితో రాణించాలని డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కృష్ణప్రియ థియేటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన చెన్నపట్నం ఫిల్టర్ కాఫీ షాప్‌ను డాక్టర్ జాస్తి సుబ్బారావు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి మహబూబ్ జానీ, రాష్ట్ర నూర్ భాషా సంఘం ఉపాధ్యక్షులు షేక్ మదీనా మీరా, వార్డు కౌన్సిలర్ కల్లూరు పద్మజ, ఎస్.కె నాయబ్ రసూల్ ఎస్.కె కాజా హుస్సేన్ డాక్టర్ ఖాజా, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

అన్ని రకాల దరఖాస్తులను పరిష్కరించాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ఎలాంటి పెండింగ్ లేకుండా ధరణి మోడ్యూల్‌లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే రెవెన్యూ అధికారులను ఆదేశించారు.శుక్రవారం పోచంపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి పెండింగ్ దరఖాస్తులను, ధరణి రిజిస్ట్రేషన్లను పరిశీలించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్యాలయం చుట్టూ రోజుల తరబడి గా తిప్పుకోవద్దని,సామరస్యంగా సమస్యలను పరిష్కరించాలన్నారు.అధికారులు ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించినట్లయితే ప్రజలు వారిని వెళ్లవేలా గుర్తుంచుకుంటారన్నారు.రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించవద్దన్నారు.ఆయన వెంట తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

బాల్యమిత్రుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-తుంగతుర్తి

తమతో చదువుకున్న తోటి బాల్యమిత్రుడు భాష యొక్క తండ్రి షేక్ సయ్యద్ ఇటీవల అనారోగ్యానికి గురై మరణించగా.. విషయం తెలుసుకున్న భాష మిత్రులు అండగా మేము న్నామంటూ ఆర్థిక సహాయం అందజేసి మిత్రుడి కుటుంబాన్ని పరామర్శించారు. సయ్యద్ పదవ రోజు సందర్భంగా రూ18,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాషా మిత్రులు నారాయణదాసు నాగరాజు, పోడేటి సాయికృష్ణ, మున్నా లింగన్న, రోహిత్, మధు, సాయి, భరత్, సుధాకర్, తస్నీరు సాయి, మజ్జిలల్, అశోక్, శాంతన్, భాస్కర్, అనిల్, కిష్ట, రమేష్, ప్రవీణ్, రహీమ్, బౌరోజు శ్రీకాంత్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | జూన్ 29, 2024 | www.navatelangana.com

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని పోలీస్ స్టేషన్ను శుక్రవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ సందర్శించి స్టేషన్ పరిసర పనితీరు వివరాలు పనితీరు గురించి అడిగి తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్కు వచ్చేటటువంటి ప్రజలతో పోలీసులు గౌరవంగా ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరించాలని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, నేరాలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు చర్యలు తీసుకోవాలని శాంతి భద్రతకు సంఘ విద్రోహ వ్యతిరేక శక్తులకు కార్యకలాపాలకు పాల్పడే వారిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. గంజాయి, డ్రగ్స్ మార్కద్రవ్యాల నిర్మూలన కట్టడి కోసం పటిష్టంగా కృషి చేయాలని అన్నారు. వీరి వెంట దేవరకొండ డిఎస్పి గిరిబాబు, కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్, ఎస్సై రామ్మూర్తి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

'తొలిదశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

1969 తెలంగాణ తొలిదశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్ర హరి రామరాజు అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డిని హైదరాబాదులోని ప్రజాభవన్‌లో కలిసి ఉద్యమకారుల సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు.1969 ఉద్యమంలో చాలామంది ఉద్యమకారులు జైళ్ల పాలైన వారి వద్ద ఎఫ్ఐఆర్ కాపీలు లేనందున ప్రత్యామ్నాయ మార్గం ద్వారా వారిని గుర్తించి డిమాండ్లను పరిష్కరించాలనీ కోరినట్లు తెలిపారు. డిమాండ్లను సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారనీ అన్నారు. చిన్నారెడ్డి కలిసిన వారిలో ఉపాధ్యక్షులు వనం చంద్రమౌళి, కే సీతారాం రెడ్డి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మి నారాయణ, కోశాధికారి నరేంద్రనీ విద్యాసాగర్, సభ్యులు కొత్తూరు వెంకటేశ్వర్లు ,ముత్తినేని వెంకటేశ్వర్లు, చిత్రం భద్రమ్మ బంధు రుద్రమ్మ తదితరులు ఉన్నారు.

టీడీపీ మున్సిపల్ అధ్యక్షునిగా జంగయ్యగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని టీడీపీ పట్టణ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మును గోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో నూతనకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సుంకరి జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షునిగా గోశిక పాండు, తొర్పునూరి శ్రీనుగౌడ్, బోసి నర్సింహా, ప్రధానకార్యదర్శిగా చిలువేరు రాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు జంగయ్యగౌడ్ మాట్లాడుతూ టీడీపీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతామని తెలిపారు. తనపై నమ్మకంతో మున్సిపల్ అధ్యక్షునిగా నియమించినందుకు ప్రతి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశంగౌడ్, నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, పాశం రఘుపతి, గుమ్మడి అంజిరెడ్డి, గోవిందాచారి, మారయ్య, వీరయ్య, రామదాసు, ఎల్లయ్య, కృష్ణయ్య, బిక్షమయ్య, నారాయణ, అంజయ్య పాల్గొన్నారు

పీహెచ్‌సీలను బలోపేతం చేయాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రైమరీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రులను బలోపేతం చేసి డాక్టర్లు, నర్సులు, సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని (అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. శుక్రవారం ఐద్వ ఆధ్వర్యంలో నల్గొండ మండలం రాములబండ పీహెచ్‌సీలో అదేవిధంగా తిప్పర్తి మండల కేంద్రం పీహెచ్‌సీలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిహెచ్ఈఎల్ లో మందుల కొరత ఉందని అవసరమైన మందులు సరఫరా చేయాలని అన్నారు. కనీస సౌకర్యాలు కూడా లేవని, నిధులు కేటాయించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. పీహెచ్సీలలో నెట్ సౌకర్యం లేకపోవడం వల్ల డాటా ఎంట్రీ చేసే పరిస్థితి లేదన్నారు. కనీసం మంచినీళ్ల కూడా లేవని పేర్కొన్నారు. ఐ డ్రాప్స్ కూడా సరఫరా లేవని తెలిపారు. ఈ సమస్యలపై త్వరలో జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, బొల్లోజు భారతమ్మ మనమ్మ, సుభద్ర, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



మాజీ పీడీ కాళిందినిపై ప్రాథమిక విచారణ పూర్తి

- వాంగ్మూలం నమోదు చేసిన అదనపు కలెక్టర్
- వారంలో రెండో ఎంక్వయిరీ కొనసాగే అవకాశం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నల్లగొండ డీఆర్డీఏ మాజీ పీడీ కాళిందినిపై శుక్రవారం ప్రాథమిక విచారణ పూర్తయింది. జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర తన చాంబర్లో విచారణ చేపట్టారు. ఈ విచారణకు డిఆర్డిఏ మాజీ పిడి కాలిందిని, సామాజిక కార్యకర్త కట్ట వెంకటేశం, ఆర్టిఐ కార్యకర్త కల్లూరి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ విచారణలో అదనపు కలెక్టర్ వారి నుండి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. కాగా విచారణను మరో రెండు, మూడు సార్లు కొనసాగించే అవకాశం ఉంది. మరో వారం రోజుల్లో రెండవ విచారణ చేపట్టనున్నట్లు తెలిసింది. కాగా సాక్షాధారాలను సామాజిక కార్యకర్త కట్ట వెంకటేశం, ఆర్టిఐ కార్యకర్త కల్లూరి వెంకటేశం లు అందించేందుకు ప్రయత్నించగా కావలసినప్పుడు అడుగుతామని, రెండవ విచారణలో వీడియో కూడా తీస్తామని అదనపు కలెక్టర్ సూచించినట్లు ఓ సామాజిక కార్యకర్త పేర్కొన్నారు.

అనుమతి లేని పదార్థాలు అమ్మితే చట్టపరమైన చర్యలు

నవతెలంగాణ-చౌటుప్పల్

అనుమతి పొంది ఉన్న పదార్థాలను మాత్రమే అమ్మాలని, అనుమతి లేని పదార్థాలను అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ జిగ్నేటెడ్ ఆఫీసర్ ఎం.సుమన్ కల్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలోని పలు సూపర్ మార్కెట్లను వారు ఆకస్మికంగా తనిఖీలుచేశారు. అమ్మే ప్రతి పదార్థంపై ఎంఎఫ్‌జీ తేదీ, ఎక్స్‌పైరీ తేదీ తప్పకుండా ఉండాలన్నారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతి పొంది ఉన్న పదార్థాలను మాత్రమే అమ్మాలన్నారు. సూపర్ మార్కెట్ మొత్తం తిరిగి ప్రతి వస్తువును పరిశీలించారు. వారివారి దగ్గరి నుండి శాంపిల్స్ సేకరించి, హైద్రాబాద్‌లోని టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. సేకరించిన ఆహార శాంపిల్స్ కల్తీ అని తేలినట్టయితే, వాటి ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రజలకు అందించే ఆహార పదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యకరంగా ఉండేలా చూడాలని సూచించారు. తినుబండగు ఆహార పదార్థాల వ్యాపారస్తులు ఎవరైనా తప్పకుండా ఫుడ్ లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు.



నసర్లపల్లి, తిర్మలాపురం గ్రామాల రహదారిని పట్టించుకోరా..?

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని నసర్లపల్లి నుండి తిర్మలాపూరం, నెల్వలపల్లి, ఉప్పరపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి మీదుగా ఓవర్ లోడుతో టిప్పర్లు తిరుగుతున్నాయని ఈ మూడు గ్రామాలప్రజలు ఈ రోడ్డు సమస్యవల్ల ఇబ్బందులు పడుతున్నారని నెల్వలపల్లి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఆరోడ్డు శంకుస్థాపన జరిగి దాదాపు 9 నెలలు అవుతున్నా రోడ్డు పనులు ప్రారంభం కాకమునుపే రోడ్డు గుంతల మయంగా మారిందని అన్నారు. ఈ రహదారిలో గుంతలు మిట్టల వల్ల స్కూలు వ్యాన్లు, ఆటోలు వెళ్లే పరిస్థితి లేక,ప్రమాదాల బారిన పడుతున్నారని ప్రయా ణికులు ఆరోపిస్తున్నారు. ఇలా ప్రయాణిస్తే గుంతలో పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ దుమ్ము ధూళితో సమస్యలను ఎదుర్కొంటున్నవారే. ఈ రోడ్డుపై టిప్పర్లు తిరగడం వల్ల దుమ్మువల్ల ఆచుట్టు పక్కల పంటపొలాల వారికి నష్టం వాటిల్లడమే కాకుండా , ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుంటే దుమ్ముతో ముందు ఏం కనపడక ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి టిప్పర్లు తిరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.





మట్టి అక్రమ దందాను అరికట్టాలి

గోర్తటి మధు యాదవ్

మట్టి అక్రమ దందా ను అరికట్టాలి. నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్లను, ప్రారంభం కాకమునుపే రోడ్డు గుంతల మయంగా మారు తుంది. రెండు మూడు గ్రామాల నుండి వందలాది టిప్పర్లతో మట్టి ని తీసుకెళుతుండడంతో రోడ్డు ధ్వంసమైంది. దుమ్ముతో చుట్టుపక్కల పైరు పంటలు కూడా నష్టం వాటిల్లుంది. టిప్పర్లు ఆపి రోడ్లను కాపాడాలి.

మంత్రి ఉత్తమ్ సహకారంతోనే గ్రామాల అభివృద్ధి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



రాష్ట్ర భారీ నీటి పారుదల పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి మంజూరుచేసిన నిధుల ద్వారానే గ్రామాల అభివృద్ధి పథంలో ఉన్నాయని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ బూరుగడ్డ పీఏసీఎస్ చైర్మన్ దొంగరీ వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన రూ. పది లక్షల రూపాయలతో సీసీరోడ్డు పనులకు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, దొంగరి వెంకటేశ్వర్లుతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్, ఎంపీటీసీ మచ్చ వెంకటేశ్వర్లు, యరగాని నరసింహారావు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మర్రిగూడెం గ్రామశాఖ మౌలానా, సయ్యద్ ఇబ్రహీం, సయ్యద్ అజ్మతుల్లా, జోగేశ్వరరావు, శ్రీపతి పిచ్చయ, సయ్యద్ గౌస్, రబ్బానీ, గల్లా శ్రీనివాస్, సన్నిధి వెంకట్నార్సయ్య, మక్కా ఆదినారాయణ, మల్లేష్, మీరాస, మొయినుద్దీన్, పాషా, రహ్మతుల్లా, అల్లాబక్షు, నాగరాజు, వీరబాబు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-చండూరు

ఆరోగ్య రహిత జి.పి.లుగా తీర్చిదిద్దటమే మన ముందున్న లక్ష్యమని అధికారులు ప్రత్యేక కృషి చేయాలని ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్, జడ్పిటిసి కర్నాటి వెంకటేశం సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో చివరి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున జీ.పీ.లలో ఎక్కడ కూడా జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులతో పాటు గ్రామ, మండల స్థాయి అధికారులు కలసి పనిచేస్తూ నివారణకు కృషి చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రాథమిక ఉన్నత పాఠశాల, హైస్కూల్లో పాఠశాల ఆవరణను శుభ్రంగా ఉంచు కోవలసిన బాధ్యత ప్రత్యేక అధికారులదే అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలలో కుక్కలు బేడతా ఎక్కువగా ఉందని, కుక్కల్ని నివారించాలని సభ దృష్టిని ఎంపీటీసీలు తీసుకొచ్చారు. బోడంగి పరిధిలో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని సభ దృష్టికి ఎంపీటీసీలు తీసుకొచ్చారు. ఎంపీటీసీల,జడ్పిటిసి ల పదవి కాలం ముగుస్తున్నప్పటికీ ప్రజల్లో కలిసిమెలిసి ఉండే విధంగా ఉండాలన్నారు. అనంతరం ఎంపీపీ ఎంపీటీసీ లకు సన్మానం చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధులకు సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీడీఓ విల్ అనురాధ, తహసీల్దార్ దశరథ, డిప్యూటీ తహసీల్దార్ నిర్మలా దేవి, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీస్ట్రీట్‌బోర్డును ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్ రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చెరుకుబావి, కింగ్స్ హాస్పిటల్ ఆవరణలో శుక్రవారం కాలనీ స్ట్రీట్ బోర్డును చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తరుణంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సారథ్యంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ ప్రజలకు సౌలభ్యంగా ఉండే విధంగా కాలనీ స్ట్రీట్ బోర్డు ఏర్పాటుచేసి గూగుల్ ద్వారా కాలనీలోని గమ్యాన్ని సునాయాసంగా చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఏఈ వెనిల్‌కుమార్, కౌన్సిలర్ ఆలె నాగరాజు, డాక్టర్ చింతకింది కాటంరాజు, నాయకులు బొడిగె బాలకృష్ణ, ఎమ్‌డి.ఎజాస్, ఖలీల్, సిలివేరు శ్రీశైలం, చెరుకు లింగస్వామిగౌడ్, శివ, వర్కాల రాము, రాకేశ్‌రెడ్డి, వీరమల్ల యాదయ్యగౌడ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



బొమ్మాయిపల్లిలో లబ్దిదారులకు ప్లాట్లు పంపిణీ చేయాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డు బొమ్మాయిపల్లి 30ఏండ్ల కింద ఇచ్చిన ప్లాట్లకు స్థలాలు లబ్దిదారులకు పంపిణీ చేయాలని కోరుతూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఏషాల అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా సర్వేనెంబర్ 118 2.88 సెంట్ల భూమి బొమ్మాయిపల్లి రైల్వేస్టేషన్ సమీ పంలో ఖాళీగా ఉన్నదని ఇట్టి భూమి రైతు నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. బలహీనవర్గాలకు ఇంటి నివేషణ స్థలాలు ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించిందని, దానిని అమలు చేయడంలో అప్పటి ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత,సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, 11వ వార్డు సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి చింతల పెంటయ్య, మండల కౌన్సిల్ సభ్యులు మరిపెళ్లి రాములు, నాయకులు షర్ఫుద్దీన్, దొడ్డి బాలయ్య కూరం పోషాలు, పర్వతం బాలకృష్ణ, కడారి అండాలు, చిలుకూరి భారతమ్మ, చింతల అమృత, దాసరి విజయ పాల్గొన్నారు.



సూపర్‌మార్కెట్లపై ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

చౌటుప్పల్ పోచంపల్లి.పట్టణంలో సూపర్‌మార్కెట్లను పోచంపల్లిలోని రిలేయన్స్ స్మార్ట్ సూపర్‌మార్కెట్‌లను ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. సుమన్‌కల్యాణ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి శుక్రవారం ఆకస్మికంగా దాడులు జరిపారు అమ్మే ప్రతి పదార్థంపై mfg డేటు, expired Dates తప్పకుండా ఉండాలని,తప్పకుండ FSSAI అనుమతి పొంది ఉన్న పదార్థాలను మాత్రమే అమ్మాలన్నారు. లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సూపర్ మార్కెట్స్ మొత్తం తిరిగి ప్రతి వస్తువును పరిశీలించారు.వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించారు.సేకరించిన ఆహార శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారుఎవరైనా పాల వ్యాపారులు, కిరాణా కొట్టు వ్యాపారులు, బేకరీలు, స్వీట్ హౌస్ లు,బియ్యపు వ్యాపారులు, మాంసం అమ్మే వ్యాపారులు, చేపలు అమ్మే వ్యాపారస్తులు, కూరగాయలు అమ్మే వ్యాపారస్తులు, మొదలగువారు తప్పకుండా ఫుడ్ లైసెన్సు తీసుకోవాలని తెలిపారు.

తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు తనయుడి పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తన తండ్రి కీర్తిశేషులు కాసుల యాదగిరి జ్ఞాపకార్థం తనయుడు సమ్మక్క సారలమ్మ వెంచర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మురళీధరరావు మండలంలోని కొలనుపాక గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలో శుక్రవారం విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ వెంచర్ మేనేజింగ్ డైరెక్టర్ కుమారి సబితారెడ్డి సహకారంతో, తన తండ్రి కీర్తిశేషులు కాసుల యాదగిరి జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు పుస్తకాలు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 600 మంది విద్యార్థులకు నోట్స్‌బుక్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రతి విద్యార్థికి నోట్స్ బుక్ అందేలా ముందుగానే సంఖ్యాపరంగా తగు చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామస్తులు, సభాధ్యక్షులు మోత్కూర్ ఐలయ్య మాట్లాడుతూ హెచ్ఎం, గ్రామ పెద్దల సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామస్తులు,విద్యార్థుల పక్షాన స్కూలు టీచర్స్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మెన్ చిరబోయిన కొండల్‌యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు,గ్రామస్తులు మామిడాల నర్సింహులు, ఆకుల మురళి, మోరిగాడి రమేష్, జగతయయాదవ్, బండ వీరమల్లయ్య, ఆకులసోమన్న సతీష్‌రావు, గడ్డం నాగరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జె శోభ, పాధ్యాయులు శ్రీధర్, రమేష్,బాలరాజు,దశమంతారెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



24 గంటలు ఎండానక వాననకు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం కోసం 1104 యూనియన్ అండగా ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతీయ కార్యదర్శి ఎస్.అమర్‌నాథ్,జిల్లా అధ్యక్షులు పగిడం యాదగిరి అన్నారు శుక్రవారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. యూని యన్ దిమ్మె ఏర్పాటు చేయడానికి కృషిచేసిన పోచంపల్లి సెక్షన్ లీడర్ మిస్బావుద్దీన్, బొల్లెపల్లి మహేష్ లను ప్రత్యేకంగా అభినందించారు. విద్యుత్ ఉద్యోగులకు మూడేండ్ల నుండి పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు.విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసే విద్యుత్ ఉద్యోగులకు భద్రతా పరికరాలను యాజమాన్యం వెంటనే ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు వెంకటేశం జిల్లా అదనపు కార్యదర్శి ఎ.తిరుమలయ్య, జిల్లా కోశాధికారి శ్రీనివాసరెడ్డి,చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు అల్లె రమేష్ ,చౌటుప్పల్ డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్‌రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్‌రెడ్డి, డివిజన్ అదనపు కార్యదర్శులు అశోక్ ,నోముల యాదయ్య, డివిజన్ ట్రెజరర్ సురేష్, భువనగిరి డివిజన్ అధ్యక్షులు మీర్జా షకీల్ బేగ్, కార్యదర్శి టి.రమేశ్‌రెడ్డి, గుణగంటి బాబుగౌడ్,శ్రీరామ్‌రెడ్డి, సోమిరెడ్డి, జనార్దన్, మహేష్, నర్సింహులు, స్వామి, మహేష్,యాకుబ్‌పాషా, ఏలేంద్రకుమార్,బొల్లెపల్లి మహేష్ ,అశోక్, జంగయ్య, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు

కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

నవతెలంగాణ-మోతె

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఒగ్గు సైదులు అధ్యక్షతన జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్లలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకువచ్చిందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనం విడుద ల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 10న నిర్వహించనున్న దేశవ్యాప్త నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు గ్రామంలో సిఐటియు సీనియర్ నాయకులు గుంట గాని ఏసు పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, తెలంగాణ రైతు బంధు సంఘం మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి కిన్నెర పోతయ్య దోసపాటి శ్రీను చిట్యాల రవిచంద్ర సామ సంజీవరెడ్డి,బి. వెంకటేష్ నార్ల గంగయ్య వీరన్న రమేష్ వెంకన్న పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలంపియాడ్ పోటీల్లో తేజ విద్యాలయ విజేతలు

నవతెలంగాణ-కోదాడరూరల్



వైజాగ్‌కు చెందిన ఎడు హంట్ సంస్థ ప్రతిష్ఠత్మకంగా ఏప్రిల్ నెలలో నిర్వహించిన మాథ్స్ ఒలంపియాడ్ పోటీలలో పట్టణానికి చెందిన తేజ విద్యాలయ విద్యార్థులు ప్రతిభ కనబరిచి 9 మంది పతకాలు శుక్రవారం సాధించారు. పతకాలు సాధించిన వారిలో అస్మిక, భవజ్ఞ, మోక్షిత్‌లు ప్రథమ స్థానం సాధించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ -నేరేడుచర్ల

టూవీలర్‌ను డీసీఎం ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన నేరేడుచర్ల పట్టణ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో రాజీవ్ నగర్ నేరేడుచర్లకు చెందిన షేక్ యుసఫ్(55) తన మోటార్ సైకిల్‌పై నేరేడుచర్ల నుండి మిర్యాలగూడకు వెళుతుండగా మార్గమధ్యలో నేరేడుచర్ల శివారులో గల అవని ఫుడ్స్ రైస్‌మిల్లు వద్దకు చేరుకోగానే మిర్యాలగూడ వైపు నుండి వస్తున్న డీసీఎం బైకును బలంగా ఢీకొట్టింది. యూసఫ్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు యునాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

బిజినెస్

శ్రీరామ్ ఫార్మ్ నుంచి ఐదు పంట సంరక్షణ ఉత్పత్తులు



హైదరాబాద్ : ఐదు రకాల నూతన తరం పంట సంరక్షణ, స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్ ఉత్పత్తులను ఆవిష్కరించినట్లు శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ తెలిపింది. హైదరాబాద్‌లో వీటిని ఛానెల్ భాగస్వాముల సమక్షంలో విడుదల చేసినట్లు ఆసంస్థ పేర్కొంది. కలుపు నిర్వహణ పరిష్కారానికి శ్రీరామ్ బికుటాను పరిచయం చేసినట్లు వెల్లడించింది. అదే విధంగా తన క్రిమిసంహారక పోర్ట్‌ఫోలియోలో శ్రీరామ్ సైషో, శ్రీరామ్ క్రోస్, శ్రీరామ్ ట్రెక్స్టరల్, స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్ అయినా శ్రీరామ్ ప్రోటోబజ్‌ను పరిచయం చేసినట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ చబ్రా తెలిపారు.

ఏపీ, తెలంగాణ రైతులకు స్వరాజ్ అధునాతన పడ్లింగ్ సొల్యూషన్స్



నవతెలంగాణ - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో ప్రత్యేకంగా మాగాణి నేలల్లో సాగులో తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు మహీంద్రా గ్రూప్లో భాగమైన స్వరాజ్ ట్రాక్టర్స్ సమగ్రమైన పడ్లింగ్ సొల్యూషన్స్ను అందిస్తోంది. స్వరాజ్ 843 ఎఫ్ఎం, 742 ఎస్సీ, 744 ఎఫ్ఎస్ఈ మరియు స్వరాజ్ 855 ఎఫ్ఎస్ఈ అనే స్వరాజ్ మోడల్స్ లో అధునాతన ఫీచర్లు పొందుపర్చబడ్డాయి. ఇవి అధిక సామర్థ్యంతో, మెరుగైన నియంత్రణతో, ఉపయోగించేందుకు మరింత సులభతరంగా ఉంటాయి. తద్వారా రైతులకు పబ్లింగ్ పనుల్లోను, వరి సాగులోను ఇవి సరైన ఎంపిక కాగలవు. స్వరాజ్ ట్రాక్టర్లు 4-వీల్ డ్రైవ్ ఆప్షన్తో లభిస్తాయి. తడి, బురద నేలల్లో కూడా ఇవి అత్యుత్తమ కర్షణ సామర్థ్యాన్ని అందిస్తాయి. పనులు నిరాటంకంగా సాగేందుకు, జారి పడే సమస్యలు తలెత్తకుండా ఇవి సమర్థంగా పని చేస్తాయి. అంతేగాకుండా, ఇండిపెండెంట్ పవర్ టేక్-ఆఫ్ (ఐపీటీవో) వల్ల పీటీవో-చాలిత సాధనాలపై పూర్తి నియంత్రణ లభిస్తుంది. అలాగే పనితీరు, విశ్వసనీయత కూడా మెరుగ్గా ఉంటుంది. ఈ ట్రాక్టర్లలో 12 ఫార్వర్డ్, 3 రివర్స్ గేర్లతో విస్తృతమైన స్పీడ్ శ్రేణి ఉంటుంది.

టెక్ ప్లాట్‌ఫారమ్‌తో బీమా ఆఫర్‌ను పునర్నిర్వచిస్తున్న హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ సాధారణ బీమా సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, తన ప్రధాన కార్యాచరణ వ్యాపార ప్రక్రియల పునరుద్ధరణతో ఒక మైలురాయి చేరవను సగర్వంగా ప్రకటిస్తోంది. డక్ క్రీక్ ప్లాట్‌ఫారమ్‌కు చెందిన నూతన-తరపు సాంకేతిక సామర్థ్యాలను ఉపయోగించుకోవడం, భారీ కార్యాచరణ సామర్థ్యాలతో 'డిజిటల్ ఫస్ట్' బీమా సంస్థ నిబద్ధత దిశగా సంస్థ ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరణతో, బీమా సంస్థ ఇప్పుడు వినియోగదారులకు మెరుగైన అంతరాయం లేని, సహజమైన అనుభవాలను అందించేందుకు మరియు మెరుగైన హైపర్ పర్సనలైజ్డ్ బీమా పరిష్కారాలను అందించేందుకు సిద్ధంగా ఉంటుంది. అంతేకాకుండా, ఈ నూతన-తరపు సాంకేతికత బీమాను మరింత సరసమైనదిగా, ఎక్కువమంది వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అనుకూలీకరించిన ఉత్పత్తుల రోల్-అవుట్, నూతన తరపు ఇన్‌సర్‌టెక్‌లతో టై-అప్ చేయడం ద్వారా ఎక్కువ విభాగాలకు నూతన వినియోగదారులు చేరుకునేందుకు బీమా సంస్థను అనుమతిస్తుంది.

జైస్వాల్‌ను ఓపెనర్ పంపించాలి: శ్రీశాంత్

నవతెలంగాణ - హైదరాబాద్

ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ 2024లో రోహిత్ శర్మతో కలిసి ప్రారంభించడంపై ప్రముఖ క్రికెటర్ శ్రీశాంత్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యశస్వి జైస్వాల్‌ను చూడటానికి నేను ఇష్టపడతాను అని పేర్కొన్నారు. "విరాట్ కోహ్లి మూడవ స్థానంలో (నంబర్ 3) వస్తున్నందున ఈ టి20 ఫార్మాట్లో రోహిత్ శర్మతో కలిసి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్ ప్రారంభిస్తే బాగుంటుంది. ఈ విషయంలో విరాట్ కోహ్లి వద్ద తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించే స్వేచ్ఛ యశస్వి జైస్వాల్కు ఉంటుంది. నా తర్వాత బ్యాటింగ్ చేసేందుకు విరాట్ భాయ్ (విరాట్ కోహ్లి) ఉన్నాడనే ధైర్యంతో రోహిత్ శర్మ షీట్-యాంకర్ పాత్రను పోషిస్తే, యశస్వి జైస్వాల్ స్వేచ్ఛగా ఆడేందుకు అవకాశం ఉంటుంది. విరాట్ కోహ్లి వచ్చి ఇన్నింగ్స్ను స్థిరీకరించి స్కోర్ను బోర్డుపై ఉంచుతాడు లేదా యశస్వి జైస్వాల్ బౌలింగ్ తర్వాత ఓపెనింగ్ చేయడం, విరాట్ కోహ్లి వచ్చి రోహిత్ శర్మతో ఆటను ముగించడం వంటివి ఏమీ ఇబ్బంది కలిగించవు" అని అభిప్రాయపడ్డారు. ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2024 డిస్నీ హాట్‌స్టార్ మొబైల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది.

ఒకే వేదికపైకి చంద్రబాబు, రేవంత్..

- వచ్చే నెల 20,21 తేదీల్లో హైదరాబాద్‌లో కమ్మ మహాసభ
- హాజరుకానున్న ఇరువురు సీఎంలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌లు ఒకే వేదికను పంచుకోనున్నారు. వచ్చే నెల 20,21 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే కమ్మ మహాసభకు వారిద్దరూ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. సీఎంలుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చంద్రబాబు, రేవంత్ ఇప్పటి వరకూ కలుసుకోలేదు. అందువల్ల జులైలో వారి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. గత డిసెంబరులో రేవంత్ సీఎంగా ప్రమాణం చేసినప్పటికీ... అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌తో భేటీ కాలేదు. అటు వైపు నుంచి జగన్ కూడా రేవంత్‌ను కలవలేదు. ఈలోగా ఏపీలో ఎన్నికలు రావటం, ఆ తర్వాత జగన్ ఓడిపోవటం చకచకా జరిగాయి. అనంతరం చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రేవంత్‌కు ఆహ్వానం అందిందా? లేదా ? అన్నది తెలియదు గానీ, ఆయన ఆ కార్యక్రమానికి హాజరు కాలేదు. చంద్రబాబు ఎన్డీయే కూటమిలో ఉన్న నేపథ్యంలో... ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎంగా రేవంత్ ఆ కార్యక్రమానికి గైర్హాజరయ్యారనే అభిప్రాయాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో త్వరలో జరగబోయే వీరిద్దరి భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఒకే వేదికను పంచుకోనున్న సీఎంలు ఇరు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలపై చర్చిస్తారా? లేదా..? అన్నది వేచి చూడాలి. కాగా కమ్మ మహాసభకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కూడా హాజరుకానున్నారని నిర్వాహకులు జెట్టి కుసుమకుమార్ తెలిపారు.

పాడి రైతులు ఆందోళన చెందొద్దు

- విజయా డెయిరీ ప్రకటన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

విజయ తెలంగాణ పాడి రైతులకు గిట్టుబాట ధర కల్పించాలనే సదుద్దేశంతో ఎన్నడూ లేని విధంగా పాల సేకరణ ధరను పెంచామని విజయ డెయిరీ అని ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో పాలసేకరణ పెరగడంతో రైతులకు చెల్లించాల్సిన బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్నదని తెలిపింది. రైతులు ఆందోళన చెందొద్దనీ, త్వరలోనే బకాయి బిల్లులు చెల్లిస్తామని రైతులకు విజ్ఞప్తి చేసింది.

గెస్ట్ లెక్చరర్లు కొనసాగింపు

- ఇంటర్ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1,654 మంది గెస్ట్ లెక్చరర్లను 2024-25 విద్యాసంవత్సరంలో కొనసాగిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ విద్యాశాఖ కమిషనర్ శృతి ఓజా శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. గత విద్యాసంవత్సరంలో పనిచేసిన వారిని ప్రస్తుత విద్యాసంవత్సరంలోనూ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఉత్వర్వులను విడుదల చేయడం పట్ల గెస్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామెర ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్ హర్షం ప్రకటించారు.

జులై 18 నుంచి డీఎస్సీ రాతపరీక్షలు

ఆగస్టు 5 వరకు నిర్వహణ

- ఆన్‌లైన్‌లో రోజు రెండు విడతల్లో
- పూర్తిస్థాయి షెడ్యూల్ విడుదల


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మెగా డీఎస్సీ రాతపరీక్షలు కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో ఆన్‌లైన్‌లో వచ్చేనెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆగస్టు ఐదో తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. పోస్టు కేటగిరీ, మాధ్యమం వారీగా డీఎస్సీ రాతపరీక్షలకు సంబంధించిన పూర్తిస్థాయి షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం విడుదల చేశారు. మెగా డీఎస్సీకి 2,79,966 దరఖాస్తులొచ్చిన విషయం తెలిసిందే. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సంగతి విదితమే. ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో రెండో విడతల్లో రాతపరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. వచ్చేనెల 18న మొదటి విడతలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్), స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) తెలుగు మాధ్యమం అభ్యర్థులకు రాతపరీక్షలుంటాయని పేర్కొన్నారు.

రెండో విడతలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ) పోస్టుకు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, కన్నడ, తెలుగు మాధ్యమాల్లో పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు.

అదేనెల 19న మొదటి విడత, రెండో విడతలో ఎస్జీటీ తెలుగు మాధ్యమం అభ్యర్థులకు పరీక్షలుంటాయని వివరించారు. ఆగస్టు ఐదో తేదీన మొదటి విడతలో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగు మాధ్యమంలో, రెండో విడతలో లాంగ్వేజ్ పండిట్ (హిందీ) అభ్యర్థులకు రాతపరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

మెగా డీఎస్సీ ఆన్‌లైన్‌లో రాతపరీక్షల వివరాలు

పరీక్ష తేదీ	కేటగిరీ	మాధ్యమం
జులై 18న మొదటి విడత	స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్)	తెలుగు
	స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్)	
రెండో విడత	పీఈటీ	హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, కన్నడ
జులై 19న మొదటి విడత	ఎస్జీటీ	తెలుగు
రెండో విడత	"	"
జులై 20న మొదటి విడత	ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్)	ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగు
రెండో విడత	స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్)	తెలుగు, ఉర్దూ
జులై 22న మొదటి విడత	ఎస్జీటీ	తెలుగు
రెండో విడత	స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్)	ఇంగ్లీష్, హిందీ, కన్నడ, మరాఠీ, తెలుగు, ఉర్దూ
జులై 23న మొదటి విడత	ఎస్జీటీ	ఇంగ్లీష్, తెలుగు
రెండో విడత	"	తెలుగు
జులై 24న మొదటి విడత	స్కూల్ అసిస్టెంట్ (బయలాజికల్ సైన్స్)	తెలుగు
జులై 25న మొదటి విడత	స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)	--
రెండో విడత	స్కూల్ అసిస్టెంట్ (ఉర్దూ, తెలుగు,ఇంగ్లీష్, మరాఠీ)	
జులై 26న మొదటి విడత	లాంగ్వేజ్ పండిత్ (తెలుగు)	--
	ఎస్జీటీ	హిందీ, బెంగాలీ, కన్నడ తమిళం, ఉర్దూ, మరాఠీ
రెండో విడత	పీఈటీ	తెలుగు
జులై 30న మొదటి విడత	స్కూల్ అసిస్టెంట్ (సోషల్)	హిందీ, తెలుగు, ఉర్దూ, మరాఠీ
రెండో విడత	"	ఇంగ్లీష్, తెలుగు
జులై 31న మొదటి విడత	స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్)	తెలుగు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, మరాఠీ
	స్కూల్ అసిస్టెంట్ (బయలాజికల్ సైన్స్)	తెలుగు
రెండో విడత	స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్)	తెలుగు, ఉర్దూ
ఆగస్టు 1న మొదటి విడత	ఎస్జీటీ	ఇంగ్లీష్, తెలుగు
రెండో విడత	స్కూల్ అసిస్టెంట్ (సోషల్)	తెలుగు
ఆగస్టు 2న మొదటి విడత	లాంగ్వేజ్ పండిట్ (తెలుగు)	--
రెండో విడత	స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్)	తెలుగు, ఉర్దూ
	స్కూల్ అసిస్టెంట్ (హిందీ, కన్నడ, మరాఠీ, సంస్కృతం, ఉర్దూ)	
ఆగస్టు 5న మొదటి విడత	స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్)	ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగు
రెండో విడత	లాంగ్వేజ్ పండిట్ (హిందీ)	

సీపీఎస్‌ను రద్దు చేయండి

- ఆదాయపు పన్ను పరిమితిని పెంచండి
- కేంద్ర ఆర్థిక మంత్రికి టీఎన్జీవో, టీజీవో వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని టీఎన్జీవో, టీజీవో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఆదాయపు పన్ను పరిమితిని రూ.రెండున్నర లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచాలని కోరాయి. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి కె నిర్మలాసీతారామన్‌ను శుక్రవారం టీఎన్జీవో, టీజీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఏటూరి శ్రీనివాసరావు నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ఉన్న పన్ను విధానంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్లు దాదాపుగా మూడు నెలల వేతనాన్ని ఆదాయపన్ను పరిధి కింద కోల్పోతున్నారని తెలిపారు. మెడికల్ ఖర్చులు, విద్య మీద పెట్టే ఖర్చులు పెరుగుతున్న సందర్భంగా అదనంగా రూ.ఏడున్నర లక్షలకు ఆదాయపు పన్ను పరిమితిని పెంచాలని పేర్కొన్నారు. సేవింగ్ పరిమితిని రూ.ఒకటిన్నర లక్షల నుంచి రూ.నాలుగు లక్షలకు పెంచాలని కోరారు. హౌసింగ్ రుణాల మీద వడ్డీని రూ.4.50 లక్షలకు పెంచాలని సూచించారు. మెడికల్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి రూ.25 వేల పరిమితిని రూ.50 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ అంశాల పట్ల కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీపీఎస్ రద్దు విషయంలో కేంద్రం పరిధిలో ఒక కమిటీని వేశామనీ, ఆ నివేదిక వచ్చిన తర్వాత అందులోని అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి తప్పకుండా సీపీఎస్‌ను రద్దు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఆదాయపన్ను పరిధి పరిమితి విషయంలో తప్పకుండా మోడీ ప్రభుత్వం వేతన జీవులను ఆదుకునే పద్ధతిలో అతి త్వరలో కొత్త విధానాన్ని తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ విషయంలో ఎవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం రాకుండా ఉండేటట్టు కేంద్ర ఆర్థిక శాఖ పక్షాన తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల ముత్యాల సత్యనారాయణగౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, టీజీవో నాయకులు రామారావు, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞశాలి పీవీ

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ పీవీ ఘాట్ వద్ద నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి, బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని, దేశ ప్రధానిగా ఆయన సేవలు మరువలేనివని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పీవీ జ్ఞానభూమి, పీవీ ఘాట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పీవీ నూతన ఆర్థిక విధానాల రూపాశిల్పి అని, భూసంస్కరణలు, ఆర్థిక సంస్కరణలు తేవడంతో భారతదేశం ప్రపంచంలో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు.

ఫామ్ హౌస్‌కు పంపినా కేసీఆర్‌కు బుద్ధి రాలేదు

- ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి ఫామ్‌హౌస్‌కు పంపినా మాజీ సీఎం కేసీఆర్‌కు బుద్ధి రాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి విమర్శించారు. అధికారంపై ఆయన ఇంకా పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియాపాయింట్‌లో రామ్మోహన్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. సీఎం కుర్చీ నుంచి జనం లాగి పడేసినా కేసీఆర్ వాస్తవాన్ని గ్రహించడం లేదన్నారు. బాద్‌షా సినిమాలో బ్రహ్మానందం క్యారెక్టర్‌లా ఆయన తీరు ఉందన్నారు. ప్రజాపాలన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తావా? అని ప్రశ్నించారు. నిరుద్యోగుల సమస్యలంటూ కేటీఆర్ ఇంకా డ్రామాలాడుతున్నారని విమర్శించారు.

బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం వల్లే సీతారామ ప్రాజెక్టు ఆలస్యం
ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం వల్లే సీతారామ ప్రాజెక్టు ఆలస్యమైందని సత్తుపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే మట్టా రాగమయి విమర్శించారు. ఆ ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు వరప్రదాయని అన్నారు. 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు ట్రయల్ రన్ పట్ల రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. 2014 కు ముందే మూడు వేల కోట్ల అంచనాతో దుమ్ముగూడెం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిందనీ, కేసీఆర్ రీ డిజైన్ పేరుతో కాలయాపన చేశారని విమర్శించారు. రూ. 18,500 వేల కోట్లకు అంచనా వ్యయం పెంచారనీ, ప్రాజెక్టు పూర్తి చేయకుండా సగం తొవ్వి వదిలేశారని గుర్తు చేశారు. నిర్వాసితులకు పరిహారం కూడా ఇవ్వలేదని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ఏడాది 1.2 లక్షల ఎకరాలకు నీళు ఇవ్వబోతున్నట్టు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో టన్నల్‌ను వచ్చే ఏడాది పూర్తి చేసి సాగు నీరు అందిస్తామన్నారు. జిల్లాకు అండగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు ఆమె ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.

జాతీయ ఉత్తమ టీచర్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

- రిజిస్ట్రేషన్‌కు తుది గడువు జులై 15

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈ ఏడాదికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుంచి కేంద్ర విద్యాశాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నదని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో వాటి సమర్పణకు వచ్చేనెల 15 వరకు గడువుందని పేర్కొన్నారు. దరఖాస్తులను http://nationalawardstoteachers.education.gov.in వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆ వెబ్‌సైట్‌ను సంప్రదించి ఎంపిక మార్గదర్శకాలు, ఇతర వివరాలను తెలుసుకోవాలని కోరారు.

దీర్ఘకాలిక ఆర్థిక లోటుపై అమెరికాకు ఐఎమ్ఎఫ్ హెచ్చరిక



అమెరికా లోటు బడ్జెట్లు, చేస్తున్న విపరీతమైన అప్పులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెరుగుతున్న ప్రమాదాన్ని తెలియజేస్తున్నాయని, అవి తక్షణమే పరిష్కరించబడాలని అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్-ఐఎమ్ఎఫ్) గురువారం హెచ్చరించింది. అమెరికా జాతీయ రుణం 35 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటోందని డేటా చూపిస్తుంది. తాజా గణాంకాల ప్రకారం, అమెరికా ఫెడరల్ బడ్జెట్ లోటు 2022 ఆర్థిక సంవత్సరంలో 1.4 ట్రిలియన్ నుంచి గత సంవత్సరం 1.7 ట్రిలియన్లకు పెరిగింది. ద్రవ్యలోటు ఈ సంవత్సరం 1.9 ట్రిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని అమెరికాలోని అధికారిక ఆర్థిక పర్యవేక్షణ సంస్థ అయిన కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ ఈ నెల ప్రారంభంలో అంచనా వేసింది. ఇది స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ)లో 7శాతానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇటువంటి అధిక లోటులు, అప్పులు అమెరికా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు పెరుగుతున్న ప్రమాదాన్ని, అధిక ఆర్థిక ఫైనాన్సింగ్ ఖర్చులకు, పరిపక్వ బాధ్యతలను సజావుగా జరగడానికి పెరుగుతున్న ప్రమాదాన్ని సూచిస్తాయి అని అమెరికా ఆర్థిక విధానాలపై జరిపిన సమీక్షలో ఐఎమ్ఎఫ్ పేర్కొంది. ఈ దీర్ఘకాలిక ఆర్థిక లోటులు నిరంతర విధానపరమైన లోపాలను సూచిస్తాయి. వీటిని అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది అని అది జోడించింది. జనవరి 2023లో చట్టబద్ధంగా 31.4 ట్రిలియన్ డాలర్లుగా నిర్ణయించబడిన రుణ పరిమితిని అమెరికా అతిక్రమించింది. అమెరికా ట్రెజరీ నుండి ఆసన్న దివాళా గురించి నెలల తరబడి హెచ్చరికల తర్వాత అధ్యక్షుడు జో బైడెన్ జూన్ 2023లో రుణ బిల్లుపై సంతకం చేశారు. అది జనవరి 2025 వరకు పరిమితిని నిలిపివేసింది. ఇది ప్రభావవంతంగా వచ్చే ఏడాది వరకు పరిమితులు లేకుండా రుణాలు తీసుకోవడాన్ని ప్రభుత్వం అనుమతించింది. బిల్లు ఆమోదం పొందిన రెండు వారాలలోపే రుణభారం 32 ట్రిలియన్లకు పెరిగింది. అప్పటినుండి పెరుగుతూనే ఉంది. అమెరికా దూకుడు వాణిజ్య విధానాల పెరుగుదలను ఐఎమ్ఎఫ్ తీవ్రంగా విమర్శించింది. చైనాతో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా వ్యాపార పరిమితుల విస్తరణ, 2023 బ్యాంక్ వైఫల్యాల ద్వారా వెల్లడైన దుర్బలత్వాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తాయని ఐఎమ్ఎఫ్ పేర్కొంది. అమెరికా అధిక వ్యయంపై తాజాగా ఐఎమ్ఎఫ్ ఈ హెచ్చరిక చేసింది. అమెరికా రుణం-స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ) నిష్పత్తి రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అత్యధికంగా ఉందని మంగళవారంనాడు ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఇసిడి)పేర్కొంది. డెట్(అప్పు)-టు-జీడీపీ నిష్పత్తి ని ఒక దేశం చేసిన అప్పులను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఉపయోగిస్తారు.

ఓఇసిడి ప్రకారం గత సంవత్సరం అమెరికా రుణం దాని జీడీపీలో లో 122 శాతానికి పెరిగింది.

ప్రపంచ గమనం

బ్రిక్స్‌లో చేరేందుకు కాంగో ఆసక్తి



బ్రిక్స్‌లో సభ్యత్వం పొందేందుకు తమ దేశ ఆసక్తిని రిపబ్లిక్ ఆఫ్ కాంగో అధ్యక్షుడు డెనిస్ ససౌ న్గెస్సో వ్యక్తం చేశారు. ఆఫ్రికన్ నాయకుడు ఈ వారం రష్యా చేరుకున్నారు. అక్కడ అతను అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశమయ్యారు. ఆఫ్రికా దేశం బ్రిక్స్‌తో సంబంధాలను పెంపొందించుకోవడానికి ఆసక్తి చూపుతుందని గురువారంనాడు రష్యా మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ససౌ న్గెస్సో నొక్కి చెప్పారు. 'బ్రిక్స్‌ను 2006లో బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా స్థాపించాయి. దక్షిణాఫ్రికా 2011లో చేరింది. ప్రస్తుతం రష్యా బ్రిక్స్ చైర్మెన్‌గా ఉంది. ఈ సంవత్సరం ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పూర్తి సభ్యులుగా మారినప్పుడు బ్రిక్స్ విస్తరించింది' అని తెలిపారు.

ససౌ న్గెస్సో మంగళవారం రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన సందర్భంగా ఆఫ్రికన్ నాయకుడికి రష్యన్ ఆర్డర్ ఆఫ్ ఆనర్ లభించింది. రష్యన్ ఫెడరేషన్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో మధ్య సంబంధాల అభివృద్ధి, పటిష్టతలకు ఆయన చేసిన గణనీయమైన కృషికి డెనిస్ సాసౌ న్గెస్సో ఈ అవార్డును అందుకున్నారు.

ఈ సమావేశంలో, రష్యా-కాంగోల సంబంధాల అభివృద్ధికి సాసో న్గెస్సో గణనీయమైన వ్యక్తిగత సహకారం అందించాడని పుతిన్ మెచ్చుకున్నారు. సాసో న్గెస్సో రెండు రష్యా-ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశాలలో పాల్గొన్నారు. మేము అన్ని రంగాలలో మా సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నాము అని పుతిన్ చెప్పారు. రష్యా, రిపబ్లిక్ ఆఫ్ కాంగో దౌత్య సంబంధాల 60వ వార్షికోత్సవాన్ని ఈ సంవత్సరం జరుపుకుంటున్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని కాంగో గౌరవ కాన్సుల్ జోసెలిన్-పాట్రిక్ మాండ్‌జెలా ప్రకారం, సాసౌ న్గెస్సో ఉత్తర రష్యన్ నగరాన్ని కూడా సందర్శిస్తారు. అక్కడ స్థానిక గవర్నర్‌తో సమావేశమవటంతోపాటు అనేక కార్యక్రమాలలో పాల్గొంటారు. జూన్ ప్రారంభంలో, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కాంగోకు అధికారిక పర్యటన చేశారు. అక్కడ ఆయన దేశ నాయకత్వంతో చర్చలు జరిపారు. వాణిజ్యం, ఆర్థిక సంబంధాలను పెంపొందించడం, ఇంధన రంగ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం, సైనిక-సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేయడంవంటి విషయాలపై లావ్రోవ్ చర్చించాడు.